26.3.62

స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 15 సంచిక 80 | హైదరాబాద్ సోమవారం 26. 3 - 1962 | 4 పేజీలు 7 నయాపైసలు

1017752

గ్రామాలకు జీవితభీమా క్రొత్త పథకం

హైదరాబాద్, మార్చి 25

గ్రామాలలో జీవితభీమా వ్యాపార వ్యాప్తికి క్రొత్త పథకానికి నేడు కేంద్ర ఆర్థిక మంత్రి మురార్జీ దేశాయి ఇక్కడికి 20 మైళ్ళ దూరంలో గల చంద్లాయ్ గ్రామంలో ప్రారంభోత్సవం చేశారు.

ఈ పథకాన్ని ఎల్. ఐ. సి. పోస్టల్ శాఖవారి సహకారంతో అమలుపరుస్తున్నది. భీమా పాలసీ తీసుకున్నవారు తమ ప్రీమియములు స్థానిక పోస్టాఫీసులోనే జమకట్టవచ్చును.

బేగంపేటలో సచివాలయ నిర్మాణం

తక్షణావశ్యకత కాదని ముఖ్య మంత్రి ప్రకటన

హైదరాబాదు, మార్చి 26

బేగంపేటలో నూతన సచివాలయ భవనాల నిర్మాణం ఇప్పుడే చేపట్టవలసిన తక్షణావసర విషయం కాదని నేడు విలేఖరుల గోష్ఠిలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి తెలిపారు ఈ విషయమై వెనుకటి మంత్రివర్గ నిర్ణయాలను తానింకా పరిశీలించాల్సి ఉందన్నారు.

ఇంతవరకూ ఆ భవనాలకు శంకుస్థాపన జరుగనేలేదు. వేచిఉండి వ్యవహరించడం మంచిది. తొందర అనవసరం అని శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు.

దొడ్డిదారిన ఎమ్మెల్సీ పదవులకు ఎగబ్రాకించడం జరుగదు

నదీజలాల వివాదంపై కాలయాపన శ్రేయస్కరం కాదు

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రకటన: సింగరేణి గనులు కేంద్రాధీనం చెయ్యబోమని వివరణ

హైదరాబాదు, మార్చి 25

అంతర్ రాష్ట్ర నదీజలాల వివాదం అపరిష్కృతంగా కాలయాపన జరగడం దేశశ్రేయస్సుకు మంచిదికాదనీ పరిష్కారసూచనలు తానేమీ ప్రతిపాదించడంలేదుగాని ఎవరికీ కష్టంలేకుండా త్వరలో సమస్య పరిష్కారం కావడం మాత్రం అవసరమనీ నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

ఈ నదీజలాల వివాదం పరిష్కారానికి చేపట్టే ప్రతిపాదన ఏదైనా అందరినిసంతృప్తిపరచజాలకపోయినా కనీసం వీలున్నంతమేరకు ఎక్కువ సంతృప్తికరంగా ఉండాలని శ్రీ సంజీవరెడ్డి నేడు విలేఖరుల గోష్ఠిలో తెలిపారు. ఏమైనా ఇచ్చిపుచ్చుకొనే తత్వం సహజంగా ఉండాలన్నారు. ఇచ్చిపుచ్చుకోడమంటే వివరిస్తూ శ్రీ సంజీవరెడ్డి 1951 ఒప్పందానికిముందే పోచంపాడు, శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు, నాగార్జునసాగర్ రెండవ దశ, తుంగభద్ర ఎగువ కాలువ పథకాలన్ని మంజూరై ఉన్న వేవని ప్రస్తావించారు. ఒక్క ముక్కలో చెప్పాలంటే ఈ ప్రాజెక్టుల విషయంలో వివాదాలేమీ ఉండరాదనే అర్థమా అని ఒక విలేఖరి ప్రశ్నించగా అవునని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

కృష్ణ [redacted]

తరలింపు మాటేమి

కృష్ణా జలాల్ని మద్రాసుకు తరలించాలన్న మద్రాసు రాష్ట్ర అభిమతాన్ని ప్రస్తావించి ఆయన అలా తరలించడానికి వీలుగా కృష్ణానుంచి మిగులు జలాలుంటాయని తాననుకోడంలేదన్నారు. అసలు మిగులు జలాలేముంటే ఈ అంతర్ రాష్ట్ర నదీజలాల వివాదమే ఉత్పన్నమయ్యేదికాదన్నారు. నాగార్జునసాగర్ రెండోదశ నిర్మాణానికే అవసరమైన నీరు కృష్ణలో లేనప్పుడు ఇక మద్రాసుకు మిగులు నీటి తరలింపు ప్రశ్నే లేదని శ్రీ సంజీవరెడ్డి స్పష్టపరిచారు. ప్రతి ఇంజనీరూ మిగులు నీరులేదని చెబుతున్నారు. ఏ ఇంజనీరైనా వచ్చి స్వయంగా అవిషయం పరిశీలించుకోవచ్చు. మిగులు నీరే ఉంటే మరి సంతోషం అని ఆయన అన్నారు.

సింగరేణి కాలరీలు కేంద్రానికి అప్పగించబోము

సింగరేణి బొగ్గుగనుల్ని కూడా కేంద్ర నిర్వహణకు అప్పగించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇష్టపడదని శ్రీ సంజీవరెడ్డి నేడు తెలిపారు. బొగ్గుగనుల విస్తరణకై గనుల నిర్వహణ అధికారం అప్పగిస్తే భారీపెట్టుబడి పెడ్తామని కేంద్రప్రభుత్వం అడిగి ఉంది. ఈ వ్యవహారపు పైలు తాను తెప్పించుకుంటున్నానని మంత్రివర్గం సమావేశమై అన్ని అంశాలూ క్షుణ్ణముగా చర్చిస్తుందనీ ఆయన అన్నారు. ఏదో నౌకా నిర్మాణ సంస్థకు కేంద్రం నుండి 20 కోట్లు ఋణం లభిస్తుంటే బొగ్గుగనులవిస్తరణ పథకానికై రాష్ట్ర ప్రభుత్వానికి ఐదారు కోట్లఋణం అందదా అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

ఇటీవల అయంతి మిషీన్స్ కంపెనీకి కేంద్రం 2½ కోట్లు ఋణం ఇవ్వదలచింది.

సింగరేణి బొగ్గుగనులు ప్రభుత్వ నిర్వహణలోనివే. ఏమైనా రాష్ట్ర ప్రభుత్వంకన్న ఎక్కువ సమర్థవంతముగా కేంద్రం వాటిని నిర్వహించలేదు. రాష్ట్రమేవాటినినిర్వహించడం రాష్ట్రానికి శ్రేయస్కరం. కాబట్టి అందుకవసరమైన ఋణాన్ని రాష్ట్ర ప్రభుత్వం సంపాదించగలదనే విశ్వాసం నాకుంది అని ముఖ్యమంత్రి వివరించారు.

'ఇప్పట్లో ఇండియా వదిలి వెళ్లను'

దలైలామా ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 25

సమీప భవిష్యత్తులో తాను భారతదేశాన్ని వదిలి వెళ్ళే అవకాశాలుఏమీ లేవని దలైలామా నేడిక్కడ విలేఖరులతో అన్నారు. నేడాయన విదేశాంగ వ్యవహారాల శాఖలో ప్రధాని శ్రీ నెహ్రూను కలిసి గంటసేపు మాట్లాడారు. తాము మాట్లాడిన అంశాలను వెల్లడించడానికి దలైలామా నిరాకరించారు.

ఇండియా - టిబెట్ సంధిని పునర్నవం చేయాలని ఇటీవలగా చైనా ఆడిగిన విషయమేమయినా చర్చించారా అన్న ప్రశ్నకాయన జవాబివ్వ నిరాకరించారు

మైసూరులో వారం రోజులు దలైలామా బౌద్ధటిబెటన్ శరణార్థిశిబిరంలో ఉన్నారు. ఆ శిబిరం అద్భుతంగా ఉందని ఆయన ప్రశంసించారు. "అక్కడి సౌకర్యాలు మరింత అభివృద్ధి చెందితే సంతోషిస్తానన్నారు.

దలైలామా మైసూరునుండి రైల్లో నేడు ఢిల్లీచేరారు. ఆయనధరంశాలకు పోయేలోగా రాష్ట్రపతి డా॥ ప్రసాద్ను, ప్రధాని నెహ్రూను, విద్యామంత్రి శ్రీ మాలిని కలుస్తారు. ప్రఖ్యాతరచయిత్రి పెరల్ బక్ కూడా దలైలామాను కలువనున్నది.

ట్రంకురూట్లపై రద్దీ

ప్రయాణీకులకు అనుగుణముగా విమానాల సంఖ్య పెంపునకు ప్రయత్నం

న్యూఢిల్లీ, మార్చి 25

ట్రంకురూట్లపై ప్రయాణీకుల రద్దీకనుగుణంగా సౌకర్యాలను కలిగించేందుకై ఇండియన్ ఎయిర్ లైన్సు కార్పొరేషన్ వివిధరకాల జెట్ విమానాలను పరిశీలిస్తున్నదని, ఫ్రెంచి కేరవెల్సును గూడ పరిశీలిస్తున్నదని విమానయాన ఉపమంత్రి శ్రీ అహమద్ మొహియొద్దీన్ నిన్న లోకసభలో ఒక ప్రశ్నకు తెలిపారు.

ఎన్ని విమానాలను కొనాలో, ఎట్టి విమానాలనుకొనాలో ఇంకానిర్ణయం జరుగలేదని ఆయన చెప్పారు. కేరవెల్సుతోపాటు వాన్‌గార్డు, ఎలెక్ట్రా, బోయింగ్, ఇలియుషిన్ విమానాలు పరిశీలించబడుతున్నవట. ఆరో 748ని కార్పొరేషన్ పరిశీలించలేదని మంత్రి చెప్పారు. అని అధికసంఖ్యలో ఉత్పత్తిచేయబడిన సబ్సిడియరీ రూట్లకు వినియోగపడ్తాయని ఆయనచెప్పారు.

ట్రంకురూట్లపై ప్రతి సంవత్సరం 20 శాతం ప్రయాణీకులసంఖ్య పెరుగుతున్నదని మంత్రి తెలియజేశారు.

రైల్లో విషవాయువు

5గురి మృతి, 150 మందికి చికిత్స

లాహోర్, మార్చి 25

పెషావర్‌నుండి లాహోర్ వెళ్తున్న ఒక రైలులో ద్రవ హరిత వాయువు ఉన్న సిలెండర్ నుండి లీకేజివల్ల విషవాయువు వ్యాపించగా 5 గురు చనిపోయారు; 150 మంది అనుపత్రిలో చికిత్సకు చేర్చబడ్డారు. కొందరి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది.

అస్సాం బడ్జెటులో కొద్దిపాటి మిగులు

షిల్లాంగ్, మార్చి 25

అస్సాం రాష్ట్ర నూతన సంవత్సర బడ్జెటును నిన్న రాష్ట్రార్థిక మంత్రి ఫక్రుద్దీన్ అలిఅహ్మద్ ప్రవేశపెట్టారు. బడ్జెటులో 16.14 లక్షల మిగులు చూపబడింది.

శ్రీ సంజీవయ్య అంగీకరిస్తారనే నా ఆశ

మంత్రివర్గ వ్యవహారాల్ని గూర్చి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వివరణ

హైదరాబాదు, మార్చి 25

మాజీ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య తన మంత్రివర్గంలో చేరడానికి అమోదిస్తారనే ఇంకా ఆశిస్తున్నానని ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు. ఆయన అమోదానికై తాను ఓపికతో వేచి ఉంటానన్నారు.

శ్రీ సంజీవరెడ్డి తాను ముఖ్యమంత్రి అయిన తరువాత ఇదే మొదటసారిగా విలేఖరుల గోష్ఠి జరిపారు.

"ఈవిషయంలో తొందరపాటేమీ ఉండరాదు. వైరుధ్యాలు లేవు కోపతాపాలూలేవు ఇంకా శ్రీసంజీవయ్య కోసం మంత్రిపదవి ఖాళీగానే ఉంచుతున్నాను" అని శ్రీసంజీవరెడ్డి తెలిపారు. శ్రీ సంజీవయ్య నూతన మంత్రివర్గంలో చేరే అవకాశంఉందా అన్న ప్రశ్నకాయన "శ్రీసంజీవయ్య చేర్తారని ప్రగాఢంగా నేను ఆశించకపోయేట్లయితే మంత్రిపదవిని అలా ఖాళీగాఎందుకుంచుతాను?" అన్నారు

విభేదాల్ని పెంచి పోషించాలను కొనేవారు కొందరుండవచ్చుగాని పార్టీలో కలతలు ఉండకూడదని రాష్ట్ర క్షేమం కోసం అంతా పని చేయాలని కోరే వారు చాలామంది ఉన్నారని శ్రీ సంజీవరెడ్డి ప్రస్తావించారు.

ప్రస్తుతం డిప్యూటీ మంత్రుల మాట లేదు

ప్రస్తుతానికితానుడిప్యూటీమంత్రుల్ని నియమించాలనుకోడం లేదనీ అవసరమనుకుంటే కొందరు యువకుల్ని పరిపాలనా వ్యవహారాల్లో సుశిక్షితులను చేసేందుకు ముందేమైనా అలోచించాల్సివస్తే చూస్తానని కూడా ఒక ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

స్టేట్ మంత్రి ప్రాముఖ్యం తక్కువది కాదు

తన మంత్రివర్గం పెద్దదీ కాదు, చిన్నదీ కాదు - సాధారణంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రధానముగా వ్యవసాయ రాష్ట్రమైనప్పటికీ వ్యవసాయశాఖ వంటి ప్రధాన శాఖ కేబినెటు మంత్రికివ్వకుండా స్టేట్ మంత్రికి వ్వడం ఎందుకు జరిగిందని ఒకరు ప్రశ్నించగా శ్రీ సంజీవరెడ్డి అన్ని వ్యవహారాలలోనూ స్టేట్ మంత్రికీ క్యాబినెటు మంత్రికి తేడా ఏమీలేదనీ స్టేటుమంత్రికివ్వబడిన శాఖ వ్యవహారాల కాతడే పూర్తిగా బాధ్యుడనీ ఆతనిశాఖ వ్యవహారాలను ఆతనితో సంప్రదించకుండా ఎటూ నిర్ణయించడం జరగదనీ వివరించారు.

స్వతంత్రుల వ్యవహారం

కొందరు స్వతంత్ర ఎం.ఎల్.ఏలు కాంగ్రెసు పార్టీలో చేరుతామని అడిగారనీ అయినా వారిని కొన్నాళ్ళు ఏపార్టీలోనూ చేరకుండా వ్యవహరించండని చెప్పాలనీ శ్రీసంజీవరెడ్డి నేడన్నారు. స్వతంత్రులన్ని చేర్చుకోవాలన్న విషయంలో తొందరేమీ లేదు వారసలు ఎలా వ్యవహరించగలరో చూద్దామని ఆయన పేర్కొనారు. ప్రతిఎన్నికల బలం పెరిగిన పరిస్థితిలో స్వతంత్రులన్ని చేర్చుకోడం మంచిదికదా అన్న సూచనకు జవాబిస్తూ ముఖ్యమంత్రి ప్రభుత్వపక్షాన్ని ఇబ్బందులలోపెట్టేటంత బలం ప్రతిపక్షాలకు లేదనీ గవర్నర్ ప్రసంగాభినందన తీర్మానంపై ఓటింగు సమయంలో క్లిష్ట ఏమీ ఇవ్వకపోయిన పరిస్థితిలోనే ప్రతిపక్షాలు ప్రభుత్వ పక్షంలో సంబంధాల్ని మాత్రమే సంతరించుకోగలిగాయనీ అన్నారు.

నీటి సరఫరా నిలుపుదల

హైదరాబాద్, మార్చి 25

చిలకలగూడ రిజర్వాయర్‌కు సంబంధించినగొట్టాలను కలుపుతున్నందున మార్చి 27 వతేదీ మంగళవారం ఉదయం 10 గంటలనుంచి సాయంత్రం ఆరుగంటలవరకు హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలోని యీక్రింది ప్రాంతాలలో నీటిసరఫరా నిలివేయబడుతుందికనుక ప్రజలుఆరోజుకు కావలసిన నీటినిముందుగా నిల్వచేసుకోవాలని కోరడమైనది.

1. ముషీరాబాదు, 2. భోలక్‌పూర్, 3. జమిస్తాన్‌పూర్, 4. రామ్‌నగర్, మోరంగడ్డ 5. విద్యానగర్, 6. అడిక్మెట్, 7. బాగారం, 8. అజాంబాద్, 9. నల్లకుంట 10. చిక్కడపల్లి 11. పద్మారావునగర్, 12. వాకర్ టౌన్, 13. చిలకలగూడ, 14. మొహమ్మద్ గూడ, 15. మైలార్‌నగర్, 16. చింతల బస్తి, 17 సీతాఫలమండి, 18. ఉస్మానియా విశ్వవిద్యాలయం. 19. న్యూ టిప్పుపేట రిపెర్చి లేబొరేటరీ-ఉప్పల్ రోడ్, 20, సెంట్రల్ రైల్వే-సికింద్రాబాదు (కవాడిగూడ పంపింగ్ స్టేషన్), 21. పాత గాటాలు కర్మాగారం, 22. కవాడిగూడ.

ఓడినవారికి ఉపఎన్నికల్లో పోటీచేసే అవకాశం

బోధన్ ఉపఎన్నిక: దరఖాస్తులమ్మకం

(మా విలేఖరి)

నిజామాబాద్, మార్చి 25

నిజామాబాద్ జిల్లాలో నున్న బోధన్ అసెంబ్లీ ఉప ఎన్నికకు కాంగ్రెస్ టికెట్టు కోరుతూ మాజీ మంత్రులు శ్రీయుతులు కొండా వెంకటరంగారెడ్డి, కొండా లక్ష్మణ్, కె. వి. నర్సింగ్‌రావు పిడిమజ్‌దూర్ సంఘాధ్యక్షులు, శ్రీ అనంతరెడ్డి, నిజామాబాద్ సహకార సంఘాధ్యక్షులు శ్రీ వి. కాయిరెడ్డి, శ్రీమతి కమలాదేవి (కాలూకా కాంగ్రెస్ కార్యదర్శిని) మరియు శ్రీ కె. వి. రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి దరఖాస్తులు పెట్టుకొన్నారు. పై ప్రముఖులు రంగంలో నున్నారు. జిల్లా కాంగ్రెస్ సంఘాధ్యక్షులు శ్రీ కె. వి. గంగాధర్‌ను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ ఎన్నిక పరిశీలకులుగా నియమించుటచే వీరు తమ దరఖాస్తును ఉపసంహరించుకొన్నారని తెలిసినది. మాజీమంత్రులు యీ నియోజకవర్గములో తను తమ పలుకుబడి ఉపయోగించుచు సంతకాలు సేకరించుచున్నారు. ఈ జిల్లాకు చెందిన అభ్యర్థులు మొట్టమొదలే సంతకాలు సేకరించినారు. సమితి సభ్యులు దాదాపు అందరికి సంతకాలుచేయుచు సంతృప్తి పరుచుచున్నారు. కొందరు మాజీ మంత్రులు నిజామాబాద్‌లో మకాం చేస్తున్నారు కూడా.

మార్కెటింగ్ కమిటీ అధ్యక్ష ఎన్నిక

నిజామాబాదుమార్కెటింగ్ కమిటీ అధ్యక్షుని యెన్నిక ఏప్రిల్ 7వ తేదీ నాలుగున్నర గంటలకు మార్కెటింగ్ కమిటీ కార్యాలయములో జిల్లా కలెక్టర్ శ్రీ దిల్‌సుఖ్‌రాం అధ్వర్యంలో జరుగనున్నది ఈ కమిటీ అధ్యక్షుని ఎన్నికలు కొన్ని వెలల క్రితము జరిగినప్పుడు శ్రీ కె. అనంతరెడ్డి ఏకగ్రీవముగా ఎన్నికయినారు. ఈ ఎన్నికలో పోరులేదని ఎన్నికను రద్దుపరిచినట్లు అధికారపూర్వకముగా తెలిసినది.

కల్పించే విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి స్పష్టీకరణ

హైదరాబాద్ మార్చి 25

ఓడిపోయిన కాంగ్రెసు అభ్యర్థుల్ని దొడ్డిదారిన పదవుల లోకి ప్రవేశపెట్టడం ఉండబోదని రాష్ట్ర ముఖ్యమంత్రి కాంగ్రెసు అధ్యక్షులు అగు శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు ప్రకటించారు. ఈ విషయములో కాంగ్రెసు నిర్దిష్టంగా విధానాన్ని రూపొందించిందన్నారు.

అయితే ఓడిన అభ్యర్థులకు ఉపఎన్నికలలో పోటీ చేసేందుకు గాని ఎగువ సభకు టీచర్ల నియోజకవర్గం గాడ్యుయేట్ల నియోజకవర్గం మొదలయిన వాటినుండి పోటీచేసేందుకు గాని అవకాశం ఇస్తే ఇవ్వవచ్చునని ఆయన సూచించారు.

నిజామాబాద్‌జిల్లా బోధన్ నుండి జరిగే ఉపఎన్నికలో ఓడిన మంత్రి లెవరైనా పోటీచేసేందుకు అవకాశం ఇవ్వబడుతుందా? అని ప్రశ్నించగా వీరు ఓడిన అభ్యర్థులు పెట్టుకొనే దరఖాస్తులు మిగతా అభ్యర్థుల వానితో పాటు పరిశీలింపబడు తాయని అన్నారు

విజయవాడ ఉప ఎన్నికల ప్రచారములో తాను ఒకటి రెండు సమావేశాలలో పాల్గొనవచ్చునని కూడా ఆయన చెప్పారు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీవాయకునిఎన్నుకొనేసమయంలో తాను హాజరుగా ఉండేందుకయి శ్రీ సంజీవరెడ్డి ఏప్రిల్ 2వ ఢిల్లీవెళ్ళి తిరిగి ఏప్రిల్ 7న తిరిగివస్తారు. ఆయన మళ్ళీ 8వ తేదీన విజయవాడ వెళ్ళి 2దినాలుంటారు. అధికార, అనధికార ముఖ్యుల్ని కలుస్తారు. ఈ సందర్భంగా ఒక ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ సంజీవరెడ్డి ప్రజలనుండి ఉపన్యాసాలద్వారా ఓట్లు సంపాదించలేమనీ ప్రజలలోరాజకీయ చైతన్యం పెరిగినందున నేరుగా వారి సమస్యలతో సంబంధాలుంచుకోడమే ఓట్లసాధనకుమార్గమనీ అన్నారు.

బస్సు రూట్ల జాతీయీకరణ

బస్సులకొరత ఇతర అవసర సామగ్రిలోలేనందువల్ల ఆర్.టి.సి. పెక్కురూట్ల ఒకేమారు చేపట్టడం సాధ్యం కాని పని అని అయినా నిర్ణీత కార్యక్రమాన్ని అనుసరించి రోడ్డు రవాణా జాతీయీకరణ కార్యక్రమం అమలు జరుగగలదని నేడు ముఖ్యమంత్రి తెలిపారు

రోడ్డు రవాణా జాతీయీకరణను గూర్చి మాట్లాడుతూ వీరు కార్పొరేషన్ సమర్థమైన అధికారులు యోగ్యమైన ఉద్యోగ బృందంతో ఈ రంగంలో పురోగమిస్తూనే ఉన్నదని సాధారణంగా మంత్రివర్గం ఆర్.టి.సి. దైనందిన పరిపాలనతో జోక్యం కల్గించుకోగలదని ఏదైనా ఫిర్యాదులు జిల్లాపరిషత్తులు రోడ్డు రవాణాకు సంబంధించి అందిన వానిని కార్పొరేషన్ అధికారులకు పంపించడం జరుగుతూ ఉంటుందని సూచించారు పెరుగుతున్న ప్రయాణీకుల అవసరాల కార్పొరేషన్ సమర్థవంతంగా తీర్చగలదని ఆశిస్తారు

లెజిస్లేటర్ కాంగ్రెస్ పార్టీ

లెజిస్లేటర్ కాంగ్రెస్ పార్టీ నేడు సమావేశమై ముఖ్యమంత్రి పార్టీ నాయకుడగు శ్రీ సంజీవరెడ్డికి పార్టీ కార్యవర్గాన్ని నామినేట్ చేసే అధికారాన్ని ఇచ్చింది

పార్టీ కార్యవర్గంలో వాయకుడు కాక, ముగ్గురు డిప్యూటీ లీడర్లు, ముగ్గురు కార్యదర్శులు, ఒక చీఫ్ విప్, ఒక లోకాధికారి, పదిహేను గురుసభ్యులుంటారు వీరిలో నల్గురుమైనా వారిటీవర్గాలనుండి తీసుకోబడుతారు.

నేటి లెజిస్లేటర్ కాంగ్రెసు పార్టీ సమావేశానికి 135 గురు కాంగ్రెస్ ఎం.ఎల్.ఏలు హాజరయినారు.

కార్య వర్గాన్ని నామినేట్ చేసే అధికారాన్ని పార్టీ నాయకునికి ఇచ్చే తీర్మానాన్ని ఎల్. సత్యనారాయణ ప్రతిపాదించగా, జి. ఎస్. రాజు అతీర్మానాన్ని బలపరిచారు. ఈ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది తర్వాత కాకాని వెంకటరత్నం, వాసుదేవనాయక్, సీతయ్య గుప్త, అరిగె రామస్వామి, గోవిందగంగారెడ్డి, సుమిత్రాదేవి నిరుద్యోగం, పరిశ్రమలు, తక్కువ ఆదాయ వర్గాలకు గృహవసతి, సాంఘిక సంక్షేమం, హరిజన పునరుద్ధరణ మున్నగు అంశాలపై మాట్లాడారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వీరు పేర్కొన్న అంశాలపై తగు రీతిగా సమాధానమిచ్చారు. మార్చి 29న రాజ్య సభకు సభ్యులు ఎన్నుకోవలసిఉన్నదని, సభ్యులు శాసనసభకు హాజరవాలని కోరారు.

పాకిస్తాన్‌లో తొలిసారి పరోక్ష ఎన్నికలు

ఏప్రిల్ 28, మే 6 తేదీలలో

కరాచీ, మార్చి 25

నూతన పాకిస్తాన్ రాజ్యాంగం ప్రకారం మొదటిసారి పాకిస్తాన్‌లో పరోక్ష ఎన్నికలు జాతీయ అసెంబ్లీకి ఏప్రిల్ 28 న రాష్ట్ర అసెంబ్లీలకు మే 6 న జరుగుతాయని ప్రకటించబడింది.

పాకిస్తాన్ చీఫ్ ఎన్నికల కమిషనర్ అక్తర్ హుస్సేన్ నిన్న విలేఖరులతో మాట్లాడుతూ జాతీయ అసెంబ్లీకి జరిగే ఎన్నికల ఫలితాలు మే 7 న రాష్ట్రాల అసెంబ్లీల ఎన్నికల ఫలితాలు మే 14 న ప్రకటింపబడుతాయన్నాడు.

మార్చి 1న ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ ప్రకటించిన పాకిస్తాన్ ప్రాథమిక ప్రజాస్వామ్య రాజ్యాంగం ప్రకారం జాతీయ అసెంబ్లీలో 150 మంది సభ్యులుంటారు. పశ్చిమపాకిస్తాన్ (రాష్ట్రాలు)ల నుండి 75 మంది చొప్పున ఎన్నికవుతారు. వీరిని 80 వేలమంది మాత్రమే ఎన్నికలలో ఓట్లువేసి ఎన్నుకొంటారు. ఈ 150 మందికాక రెండు రాష్ట్రాలకు ముగ్గురేసిచొప్పున మరో ఆర్గురు మహిళలు కూడా ఉంటారు. వారిని రాష్ట్రాల అసెంబ్లీలుఎన్నుకుంటాయి. ప్రతిరాష్ట్ర అసెంబ్లీలో కూడా 150 మంది సభ్యులుంటారు, మరో 5 గురు చొప్పున మహిళలుకూడా అసెంబ్లీకే ఎన్నుకోబడుతారు.

పాకిస్తాన్ నూతన రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఢాకా యూనివర్సిటీ విద్యార్థులు నిన్న ఉద్రేకంపు తీయబోగా బాష్పవాయు ప్రయోగం లాఠీ ఛార్జీలు జరుపబడ్డాయి. ఢాకా టైలురోడ్ ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది. చాలమంది విద్యార్థులు అరెస్టయ్యారు.

కొత్తగూడెంలో ప్రశాంతత

పర్యటించివచ్చిన ప్రజాప్రతినిధుల ప్రకటన

హైదరాబాద్, మార్చి 25

కొత్తగూడెంలోయిటీవల సంఘర్షణలు జరిగిన ప్రాంతాలలో పర్యటించి వచ్చినఖమ్మంజిల్లా పరిషత్తుఅధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు ఎం.ఎల్.ఏ, రాజ్యసభ సభ్యులు శ్రీ కె. పున్నయ్య (ఖమ్మం) శ్రీమతి టి.లక్ష్మీకాంతమ్మ ఎం పి ప్రభృతులు పర్యటనలో తాము జరిపిన విచారణను పేర్కొంటూ సంయుక్తంగాఒకప్రకటనచేశారు.

కొత్తగూడెంలో జరిపిన ఈ పర్యటనలో తాము స్థానికులను కాల్పులలో గాయపడ్డ వారి కుటుంబాల సభ్యులను కలుసుకొని తగాదాలు తలెత్తడానికి దారితీసిన పరిస్థితులను అదుపులోకి తీసుకురావడానికై ప్రభుత్వం తీసుకొన్న చర్యలను గురించి వారిద్వారా వాస్తవ విషయాలను తెలుసుకోవటం జరిగిందని ప్రభుత్వాధికారులు శాంతిభద్రతలను పరిరక్షించుటకు సకాలంలో అవసర చర్యలు తీసుకొన్నందుకు తాము హర్షిస్తున్నామని శ్రీయుతులు వెంగళరావు,పున్నయ్య శ్రీమతి లక్ష్మీకాంతమ్మ తమ ప్రకటనలో తెలియచేశారు. అక్కడి పరిస్థితులలో ఒడిదుడుకులు నర్దుకొని తిరిగి ప్రశాంతవాతావరణ మేర్పడినందుకు తమకు సంతృప్తి కలిగిందన్న అభిప్రాయాన్ని వారు వ్యక్తంచేశారు.

తులేఖుర్దు, చోదర్‌పల్లి, యాచారం, తుమ్మలూరు, తుమ్మలూరు గ్రామస్థులు రెవెన్యూ మంత్రిని కలిసి తమ గ్రామాలకు పడగండ్ల వర్షంవల్ల కల్గిన నష్టాన్ని నివేదించారు.

మంత్రి ఈ దిగువ గ్రామాల పరిశీలించి నష్టపడిన పంటచేల చూచారు:

శ్రీమతి లక్ష్మీకాంతమ్మ తమ ప్రకటనలో తెలియచేశారు. అక్కడి పరిస్థితులలో ఒడిదుడుకులు నర్దుకొని తిరిగి ప్రశాంతవాతావరణ మేర్పడినందుకు తమకు సంతృప్తి కలిగిందన్న అభిప్రాయాన్ని వారు వ్యక్తంచేశారు.

తులేఖుర్దు, చోదర్‌పల్లి, యాచారం, చింతపల్లి, నల్లవెల్లి గ్రామ ప్రజలు మంత్రిని కలిసి తరి పంటలకు కల్గిన నష్టాన్ని వివరించారు. ఈ పడగండ్ల వానవల్ల తులేఖుర్దులో 180 ఎకరాలు గుమ్మడవెల్లిలో 260 ఎకరాలు, యాచలూర్‌లో 850 ఎకరాలు చోదర్‌పల్లిలో 140 ఎకరాలు చింతపల్లిలో 240 ఎకరాలు యాచారంలో 200 ఎకరాలు నల్లవెల్లిలో 206 ఎకరాలు పంటలు నష్టపడినవి. పంటల నష్టమే కాక ఈ వర్షంవల్ల 20 పశువులు 400 మేకలు చనిపోయినవి- వరద ఇండ్లు కూలిపోయినవి. 45 ఇండ్ల పైకప్పు ధ్వంసమైనవి. పంటలకు కల్గిన నష్టం రు. 510 వేలు అని అంచనా- వరిపంట 1700 ఎకరాలలో దెబ్బతిన్నది

రైతులు బాధితులు మాఫీచేయాలని ఒక సంవత్సరంవరకు ఖరీఫ్ శిస్తు వసూలు ఆపాలని, భూమిశిస్తు తగ్గించి ఋణాల ఖరాయాల వసూలు నిలుపుచేయాలని నష్టపడిన గ్రామాలలో చౌక ధాన్యపు దుకాణాల తెరువాలని వరి విత్తనాన్ని పశువుల మేతను కొనడానికి రు. లక్షరొన్నువ తక్కావి అప్పును మంజూరు చేయాలని ఈ గ్రామాలలో ఉచితంగా ఆహార ధాన్యాన్నిసరఫరాచేయాలనికోరారు

మంత్రి తగు సహాయాన్ని ప్రభుత్వంనుండి ఇప్పించుటకుహామీఇచ్చారు.

ఇబ్రాహింపట్టణం తాలూకాలో నష్టపడిన గ్రామాలు

రెవెన్యూ మంత్రి, పరిశ్రమల మంత్రి పరిశీలన

హైదరాబాదు, మార్చి 25

రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య వెంటనిడుకొని నేడు ఇబ్రాహింపట్టణానికి వెళ్లివచ్చారు ఈ తాలూకాలో ఈ నెల 22 వ తేదీన వడగండ్ల వర్షం పడి దాదాపు ఇరువది గ్రామాలు నష్టపడినవి. ఈ గ్రామాలలో అధికంగా నష్టపడినవి తులేఖుర్దు, గుమ్మడవెల్లి, రాచులూరు, తూములూరు, చోదర్‌పల్లి, తిమ్మాపూర్, యాచారం, కొద్దిగా తక్కువ మోతాదులో నష్టపడిన గ్రామాలు చింతపల్లి నల్లవెల్లి, అరుట్ల, మీర్‌ఖాన్‌పేట, మంజాగూడా.

రాచలూరు, తుమ్మలూరు గ్రామస్థులు రెవెన్యూ మంత్రిని కలిసి తమ గ్రామాలకు పడగండ్ల వర్షంవల్ల కల్గిన నష్టాన్ని నివేదించారు.

మంత్రి ఈ దిగువ గ్రామాల పరిశీలించి నష్టపడిన పంటచేల చూచారు:

తులేఖుర్దు, చోదర్‌పల్లి, యాచారం, చింతపల్లి, నల్లవెల్లి, తిమ్మాపూర్, రాచలూరు, తుమ్మలూరు, మీర్‌ఖాన్‌పేట, మంజాగూడా. అరుట్ల, మీర్‌ఖాన్‌పేట. మంజాగూడా.

రాచలూరు, తుమ్మలూరు గ్రామస్థులు రెవెన్యూ మంత్రిని కలిసి తమ గ్రామాలకు పడగండ్ల వర్షంవల్ల కల్గిన నష్టాన్ని నివేదించారు.

మంత్రి ఈ దిగువ గ్రామాల పరిశీలించి నష్టపడిన పంటచేల చూచారు:

మాకసెషక్ కూపన్లు మరు కొన్నట్లయితే
ఉచితమైన క్లీనింగ్‌తోబాటు అరిజే
సర్వీస్+ఫిస్కౌంట్
మకు లభిస్తాయి
ఫ్యాషన్స్
ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్

కేంద్ర పారిశ్రామిక విస్తరణ శిక్షణ సంస్థ

మార్చి 26 నుంచి ఆర్థికవ్యవహారాల ద్వితీయగోష్ఠి

హైదరాబాదు, మార్చి 24

హైదరాబాదు నగరంల

కొచ్చిన్ నౌకానిర్మాణ కేంద్రం

గోవాకు మార్చబడదని

శ్రీ రాజ్‌బహద్దూర్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 25

కొచ్చిన్ నౌకా నిర్మాణ కేంద్ర ప్రాజెక్టు పనినిపీలైనంతమేరకు త్వరిత గతిని సాగిస్తామని రవాణా, రహదార్లమంత్రి శ్రీ రాజ్‌బహద్దూర్ లోక్ సభలో హామీ యిచ్చారు.

తృతీయ ప్రణాళికాంతానికి పూర్తి పనిని పూరించుటకు ప్రభుత్వ ముద్దేశించింది. కాని యేవైన కారణాలవల్ల పూర్తి కాకపోవచ్చునని ఆయన అన్నారు.

నౌకా నిర్మాణ కేంద్రమును కొచ్చిన్ నుండి గోవాకు మార్చుట జరుగదని మరో సభ్యునకాయన సమాధానమిచ్చారు.

ప్రాజెక్టు నిర్మాణ విషయమై విదేశీ సంస్థలతో సంప్రదింపులు యింకాకొంత కాలం సాగవచ్చని, 4కంపెనీలు అందిన కొలేపన్లు ప్రభుత్వ పరిశీలనలోనున్నవని, బ్రిటన్ మిషన్ రిపోర్టు 19 కోట్ల రూపాయలు ఖర్చగునని అంచనా నేసిందని మరికొన్ని ప్రశ్నలకు శ్రీ రాజ్‌బహద్దూర్ సమాధానమిచ్చారు.

కోడుమూరులో గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం

ఖమ్మం, మార్చి 25

గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం ఒకదానికి ఖమ్మం కలెక్టరు ఖమ్మము పంచాయతి సమితికిచెందిన కోడుమూరులో ప్రారంభోత్సవం జరిపారు. ఈ ఉత్సవానికి సమితి అధ్యక్షులు శ్రీ రాయెల వీరయ్య అధ్యక్షత వహించారు. ఒక పరిశీలక యాత్రను చేపడుతున్న అనేకమంది జిల్లా అధికారులు యీ ఉత్సవానికి హాజరయ్యారు.

ఖమ్మం సమితి ఏర్పడిన తరువాత ఇటువంటి శిబిరం యేర్పడడం ఇదే ప్రథమం.

నూతన పాఠశాల భవనాల ప్రారంభోత్సవం

పలవ్ పంచాయతీ సమితికి చెందిన నంధాజపల్లిలో గ్రామస్థులచే నిర్మింపబడిన నూతన పాఠశాల భవనాలకు మార్చి 20వ తేదీన ఖమ్మం కలెక్టరు ప్రారంభోత్సవం జరిపారు.

నిర్బంధ విద్యాబోధకంక్రిందఅగ్రామస్థులు నూటి నూరుమంది నమోదు అయ్యారు.

ఈ ఉత్సవానికి సమితి అధ్యక్షుడు శ్రీ కె. సత్యనారాయణ రావు అధ్యక్షత వహించారు.

కలెక్టరు, ఇతర జిల్లా అధికారులు సమితి ఉద్యోగులతో ఆచరణయోగ్యమైన సమస్యలను గురించి చర్చించారు.

భవన నిర్మాణంలో సహకరించిన అధికారులకు, ప్రజలకు శ్రీ కె.రంగారావు కృతజ్ఞత తెలిపారు.

సెంట్రల్ రైల్వే

సికింద్రాబాద్ - కాజీపేట (బి. జి) డబ్లింగ్

టెండర్ నోటీస్

(1) సికింద్రాబాద్ - మౌలాలీల మధ్య బ్రిడ్జిల నిర్మాణము ఏర్పాటుకు త్రవ్వకపు పని.

(2) అప్రోచ్ కట్టలు మరియు 168/13-14 మైళ్ళవద్ద ఆలేర్ బ్రిడ్జి నిర్మాణము.

ప్రతి టెండర్ ఫారం ఖరీదు రు. 2/-

పై రెండు పనులకు టెండరు ఫారములను చీఫ్ ఇంజనీర్, "కన్‌స్ట్రక్షన్" సెంట్రల్ రైల్వే, బొంబాయి నుండి / లేక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ "డబ్లింగ్" సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ (ఆం. ప్ర) నుండి 9-4-1962 మధ్యాహ్నము 12-0 గం॥ వరకు పొందవచ్చును. టెండర్లు చీఫ్ ఇంజనీర్ "కన్‌స్ట్రక్షన్" సెంట్రల్ రైల్వే, న్యూ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ బిల్డింగ్ దాదా భాయ్ నౌరోజీరోడ్ బొంబాయి - 1 కి 10-4-1962 మధ్యాహ్నం 15-0 గం॥ లోపు అందజేయవలెను.

కావలయును

మంచి అనుభవముగల ఆటో మోటైల్ మెకానిక్సు, లారీ డ్రైవర్లు ఇంజన్ డ్రైవర్లు, కార్పెంటర్సు, గ్రిల్లు వర్కర్సు (ఆర్. సి. సి. పనులకు) రామగుండంవద్ద పని చేయుటకు దుర్గారాంప్రసాద్, 4-1-827/3 ముస్తఫాబిల్డింగ్ జవహర్ లాల్ నెహ్రూరోడ్డు, హైదరాబాద్ నకుగాని, దుర్గారాం ప్రసాద్ గోదావరి ఖని, రామగుండము నకుగాని దరఖాస్తులు పంపవలయును.

ఇబ్రాహింపట్టణంతాలూకాలో వడగండ్ల వాన

1200 ఎకరాలకు పైగా పరిపంటనష్టం; 300 గొర్రెలు పశువుల మృతి

ఇబ్రాహింపట్టణం, మార్చి 25

ఇబ్రాహింపట్టణం తాలూకాలోని 10 గ్రామాలకు పైగా ఈ నెల 22 వ తేదీ సాయంత్రం 6 గంటలకు వడ్డ వడగండ్లవాన వలన నష్టపోయాయి సుమారు నాలుగు లక్షల రూపాయల విలువగల పరిపైరు సర్వనాశనమైనది. 1200 ఎకరాలకు పైగా సాగుచేసిన శాఖీ పరి పంట, గడ్డితోసహా చేతికందకుండా నష్టమయినది 300 కు పైగా గొర్రెలు, పశువులు వడగండ్ల దెబ్బకు ఆహుతి అయినవి. పెంకుటిండ్లకప్పులు ఎగిరిపోయి నానా విధ్వంసం జరిగింది వందలాది మామిడి చెట్లువిరిగి పోయినవి గత 80 సంవత్సరాలనుండి ఇంత విపరీతమైన వడగండ్ల వర్షము ఈ తాలూకా ప్రజలు కనివినీ ఎరుగమని చెప్తున్నారు. ఈ హృదయ విదారకమైన వార్త తెలియగానే పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ అనంతరెడ్డి, తాలూకా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ వి. రాజిరెడ్డి, స్థానిక తహసిల్దారు, డిప్యూటీ కలెక్టరు (పరికి) శ్రీ నర్సారెడ్డిగారు ఈ వడగండ్ల వలన తీవ్రనష్టానికి గురియైన గుముడవెల్లి, చిన తూండ్ల, చౌదరు పల్లి, యాచారం మొదలగు గ్రామాలలో పర్యటించి ఆయా గ్రామాల ప్రజల విపత్కర పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రభుత్వోద్యోగులు కూడా ఈదుస్థితిని చూచి అత్యంత విచారాన్ని ప్రకటించి ప్రజలకు సానుభూతి తెల్పి, చేతనైన సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. వడగండ్ల వర్షానికి గురి అయిన పైగ్రామాల ప్రజలు నానాఇక్కట్లుపడుతూ శోక వాహినిలో మునిగి పోయి వున్నారు. రోజులు గడవటం దుర్లభంగా, దుస్సాధ్యంగా వుంది.

కావున ప్రభుత్వం వారు సత్వరమే ఈ విపత్కర విషమ పరిస్థితిని సానుభూతితో పరిశీలించి ఆయా గ్రామస్థులకు కనీసం తక్కింది సాకర్యాలైనా కలిపించాలని శోక గ్రస్తులైన ప్రజల తరపున తాలూకా కాంగ్రెసు కమిటీ రబీ, తాబీ పంటల కిస్తు (రెవిన్యూ) మాఫీచేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నది. ఇంకా బకాయలు, తకావీలు అంజుమన్ బాకీలు వసూలు చేయకుండా ఆపుదల చేయాలనీ, రైతు కుటుంబాలకు ధాన్యం విత్తనాలకు వడ్లు, ఎరువులు ఉచితంగా సరఫరా చేయాలనీ, పశువుల మేతకు, ఇతర వ్యవసాయ పెట్టుబడులకు తకావీలు వెంటనే మంజూరు చేయాలనీ; రిలీఫ్ పనులు సత్వరమే ప్రారంభించాలనీ తాలూకా కాంగ్రెసు కమిటీ ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నది. (మా.వి)

పశ్చిమ ఇరియన్‌పై వాషింగ్టన్ సంప్రదింపులు

అంతగా ప్రగతి సాధించలేదని ఇండోనీషియా విదేశాంగమంత్రి అభిప్రాయం

జకర్తా, మార్చి 25

ఇండోనీషియా విదేశాంగ మంత్రి డా॥ సుబాంద్రియో పశ్చిమ న్యూగినీ భవిష్యత్తును గురించి డచ్చి ప్రతినిధులతో సాగుతున్న రహస్య సంప్రదింపులు అంతగా ప్రగతి సాధించలేదని గతరాత్రి తెలిపాడు.

నిన్న డా॥ సుబాంద్రియో ఇండోనీషియా అధ్యక్షుడు సుకర్నోతో 2 గంటలు చర్చించాడు.

డచ్చి-ఇండోనీషియా ప్రతినిధులు వాషింగ్టన్ సమీపాన మార్చి 20 న సంప్రదింపులు ప్రారంభించారు.రహస్యస్థాయిలో సాగుతున్న యీ సంప్రదింపులు రెండు రోజులు వాయిదా వేయబడ్డాయి. ఈ వ్యవధిలో ప్రతినిధులు తమ తమ ప్రభుత్వాలతో సంప్రదిస్తున్నారు.

పాలిటెక్నిక్ సంస్థ వార్షికోత్సవం

నిజామాబాదులో

నిజామాబాదు, మార్చి 25

నిజామాబాదులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ సంస్థ తృతీయ వార్షికోత్సవం యీనెల 16న జిల్లా కలెక్టర్ శ్రీ రాయ్ దిల్‌సుక్ రాం అధ్యక్షతన జరిగింది. మెదక్ సర్కిల్ సూపరింటెండింగ్ యింజనీర్ మేజర్ రంగస్వామి విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించారు. పాలిటెక్నిక్ సంస్థ ప్రిన్సిపాల్ శ్రీ వి. ప్రహ్లాద్ సంస్థ వార్షికనివేదికను అందచేశారు- విద్యార్థి సంఘ అధ్యక్షులు శ్రీ భూపతిరెడ్డి తమ సంఘంద్వారా నిర్వహించిన కార్యక్రమాలను వివరిస్తూ నివేదికను సమర్పించారు- వార్షికోత్సవ సందర్భంలో జరిగిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీమతి మోహినీ దిల్ సుక్ రాం బహుమతులందచేశారు.

వరంగల్ జిల్లాలో కమ్యూనిస్టుల దౌర్జన్య చర్యలు

వరంగల్, మార్చి 25

వరంగల్ జిల్లాలో కమ్యూనిస్టుల దుండగాలు దినదినం మితిమీరుతున్నాయి. జనరల్ ఎన్నికలలో ఓట్లు సంపాదించడానికి కమ్యూనిస్టులు కేవలము దౌర్జన్య చర్యలమీదనే ఆధారపడ్డారు ప్రజలలో భీతావహంకల్పించి, కాంగ్రెస్ కార్యకర్తల ఇండ్లపై, ఆస్తులపై దాడులుజరిపి, కాంగ్రెసుప్రచారకులు సానుభూతిపరులపై హత్యా ప్రయత్నాలు దౌర్జన్యాలు సాగించారు.

వరదన్నపేట నియోజకవర్గం అన్నారం గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ వీరస్వామిపై ఫిబ్రవరి14నాడు హత్యాప్రయత్నం చేశారు అదృష్టవశాత్తూ చావు తప్పింది. కాని తలకు బలమైన గాయాలు తగిలాయి. ఇంకా చికిత్స జరుగుతూనే వుంది. ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా ఇంకా కసి తీరలేదేమో. మార్చి 14 న పరిసర గ్రామాలనుండి దాదాపు 50 మంది రౌడీమూకను వెంటవేసుకొనివచ్చి, అర్ధరాత్రి ఊరంతా నానా బీభత్సం చేసి ఇళ్ళల్లో చొరబడి ఆడవాళ్ళు, పిల్లలను కూడా విడిచిపెట్టకుండాతీవ్రముగా కొట్టారు. సర్పంచ్ ఇంటితో సహా మరో నాలుగు ఇళ్ళు కూలగొట్టారు. తలుపులు, కిటికీలు బద్దలు కొట్టారు. కుండలూ, బోళ్ళూ ఇతర వస్తుసామగ్రి అంతా ఎత్తుకుపోయారు.

ప్రతిరోజూ రాత్రి ప్రక్కగ్రామాలనుండి రౌడీమూకలు తప్పక్రాగివచ్చి, వీధుల్లో తిడుతూ తిరుగుతున్నారు. గ్రామ ప్రజలు భయాందోళనలతో ప్రాణాలు అరచేతబెట్టుకొని బ్రతుకుతున్నారు. పోలీసువారు తక్షణచర్య తీసుకొని పరిస్థితిని అదుపుచేయకపోతే శాంతిభద్రతలు పూర్తిగా భగ్నం కాగలవు.

నరసంపేట నియోజకవర్గం మేడేపల్లి గ్రామంలో 19వ తేది నాటిరాత్రి అమాయిక రైతుల ఇళ్ళపై దాడిచేసి భోజనాలు చేస్తున్న వారిపైబడి తీవ్రముగా కొట్టారు, శ్రీ లక్ష్మణరావుకు ఛాతీ ఎముకలు విరిగాయి. మరో పద్నాలుగుమందికితీవ్రమైనగాయాలు తగిలి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

కోసీ రాజస్థాన్ కాలువ ప్రాజెక్టులకు కేంద్ర సహాయం

న్యూఢిల్లీ, మార్చి 25

కోసీ ప్రాజెక్టుపై ఖర్చు భరించడానికి 1961-62లో బీహారు రాష్ట్ర ప్రభుత్వానికి భారత ప్రభుత్వం రు. 2.50 కోట్లు అప్పు మంజూరు చేసింది.

బీహారు రాష్ట్ర ప్రభుత్వానికి యీ ప్రాజెక్టు నిమిత్తమై 1954-55 నుంచి ఇప్పటివరకు సుమారు రు 84.67కోట్ల వరకు అప్పు మంజూరు చేయడం జరిగింది.

రాజస్థాన్ కాలువ ప్రాజెక్టుకు 1961-62 లో కేంద్ర సహాయం

రాజస్థాన్ కాలువ ప్రాజెక్టుపై ఖర్చు భరించే నిమిత్తం 1961-62 లో రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వానికి భారత ప్రభుత్వం రు. 66 లక్షలు అప్పును మంజూరు చేసింది.

ఈ ప్రాజెక్టు నిమిత్తం రాజస్థాన్ ప్రభుత్వానికి 1957-58 నుంచి ఇప్పటి వరకు మొత్తం రు. 19.95 కోట్లు అప్పు మంజూరైంది.

నారీ కంట్రాక్టర్ కోలుకుంటున్న వైనం

జార్జిటౌన్, బ్రిటిష్‌గయానా. మార్చి 24

గాయపడిన భారతీయ క్రికెట్ క్యాప్టెన్ నారీ కంట్రాక్టర్ భార్య శ్రీమతి కంట్రాక్టరు శుక్రవారం నాడు బార్‌బడోస్ జనరల్ హాస్పిటల్‌లోనున్న భర్తను మూడు పర్యాయాలు దర్శించింది. శ్రీవారి కంట్రాక్టర్ కోలుకుంటున్నందుకు ఆమె సంతృప్తిని వెల్లడించింది.

ప్రస్తుతం వెస్టిండీస్‌ను పర్యటిస్తున్న భారతీయక్రికెట్ జట్టు క్యాప్టెన్ కంట్రాక్టర్ గత వారం క్రికెట్ బాల్ వల్ల గాయపడ్డాడు. ఇంతవరకు రెండు పర్యాయాలు శస్త్రచికిత్సకూడా జరిగింది.

రాష్ట్రప్రభుత్వ చీఫ్‌విప్ పదవి

హైదరాబాదు, మార్చి 24

శ్రీ మంతెన వెంకటసూర్యనుబ్బరాజు ఎం.ఎల్.ఏ. (కొత్తపేట) రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్‌గా యీ నెల 20న నియమితులయినారు.



సనత్‌నగర్ లో 24వ తేదీన పట్టణ బహుమతి బాండ్లు మరియు పోస్టాఫీసు సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ల ఉద్యమానికి చిన్న మొత్తాల పొదుపు ఉద్యమ మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి ప్రారంభోత్సవము చేశారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ శ్రీ రామమూర్తి నాయుడు అధ్యక్షత వహించారు.

ప్రజాస్వామ్యం పేరుతో ప్రజల దోపిడి

రేషనలిస్టు అసోసియేషన్ గోష్ఠిలో శ్రీ తెన్నేటి విమర్శ

హైదరాబాదు, మార్చి 25

"ప్రజాస్వామ్యం పేరుకే గాని ఆచరణలో భారతదేశంలో ఎంతమాత్రంలేదు. అధికారాన్ని స్వీకరించడానికే ఎన్నికలు కాని ప్రజాస్వామ్య పరిరక్షణకుకాదు" అని ప్రజాపార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం మొన్న రేషనలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యాన వై.యం.ఐ.యస్. హాలులో జరిగిన గోష్ఠిలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

సభకు ఇండియన్ ఇన్‌స్టిట్యూటు ఆఫ్ ఎకనమిక్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ యస్.వి. అయ్యర్ అధ్యక్షత వహించారు.

అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఆవులసాంబశివరావు సభ్యులకు స్వాగతంచెబుతూ అసోసియేషను కార్యక్రమాలను సమీక్షించారు.

మన దేశంలో ప్రజాస్వామ్యం పేరుతో ప్రజలనుదోపిడిచేయడం జరుగుతున్నదని శ్రీ తెన్నేటి విమర్శించారు. చెంగిజ్‌ఖాను ఒక రకంగా దోపిడీచేస్తే నేడు ప్రభుత్వపక్షం మరో రకముగా దోపిడీచేస్తున్నదన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకట్రావు ప్రసంగిస్తూ మనదేశంలో ప్రజాస్వామ్యం ఇప్పుడిప్పుడే వేళ్ళూనుకొంటున్నదనీ, ఇంతవరకు మూడు ఎన్నికలు జరిగాయనీ, ఈ ఎన్నికలవలన ప్రజలు అనుభవాన్ని గడించగలుగుతున్నారనీ, అందువల్లనే మంత్రులునహితం ఓడిపోవడం జరుగుతున్నదనీఅన్నారు. మనఇరుగుపొరుగు దేశాలన్నీ నియంతృత్వంవైపునకుపోతే మన దేశ మొక్కటే ప్రజాస్వామ్యాన్ని ఆచరణలో కొనసాగిస్తున్నదని అన్నారు. ప్రజల విజ్ఞానాన్ని చైతన్యాన్ని పెంపొందించడం పార్టీల బాధ్యత అనీ, ఇది జరిగినవాడు ప్రజాస్వామ్యం విజయం పొందగలదని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం అవసరమన్నారు.

శ్రీయస్.కె ఆచార్య(అడ్వొకేటు) ప్రసంగిస్తూ ఎన్నికలలో అనేకపార్టీలు పోటీచేశాయనీ, అభ్యర్థులు కూడా చాలా ఎక్కువగా పోటీచేశారనీ, అధికారంలోఉన్నపక్షం తక్కువస్థానాలు సంపాదించటం ఈ విషయంలో గమనించవలసినఅంశమన్నారు.అన్నిపార్టీల నాయకులు అసెంబ్లీ ఎన్నికలలో గెలుపొందడం కూడ గమనించాలన్నారు. కాంగ్రెసువిజయంపొందినాప్రతిపక్షాల బలము పెరిగిందన్నారు.

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ యం.వి. శాస్త్రి ప్రసంగిస్తూ ప్రభుత్వపక్షం ఎన్నికలలోజరిపిన అక్రమాలను విమర్శించారు. ప్రభుత్వపక్షం ఒకరకంగా కమ్యూనిస్టుపార్టీని ప్రతిపక్షముగా రూపొందిస్తున్నదన్నారు. కొందరు అసంతృప్తిచెందిన కాంగ్రెస్‌వాదులను, టికెట్‌దొరకని కాంగ్రెస్‌వారిని ప్రభుత్వపక్షం విలబెట్టి గ్రూపు రాజకీయాలను రేకెత్తించిందన్నారు. ఉత్తరప్రదేశ్, ఉత్తరబొంబాయిలో ఎన్నికలే దానికి నిదర్శనమన్నారు.

కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ పి. రామమహేశ్వరి ప్రసంగాన్ని ప్రస్తావించి కమ్యూనిస్టులకు ఓటివ్వదలచుకోకపోతే కాంగ్రెసుకు ఓటివ్వండని ఆయన ప్రచారం చేశాడంటూ దాని వలననే కాంగ్రెసు-కమ్యూనిస్టుపార్టీని ప్రతిపక్షంగా ప్రోత్సహిస్తున్నదని తెలుతున్నదన్నారు.

ఎన్నికలలో ప్రభుత్వపక్షం తన అధికారాన్ని దుర్వినియోగంచేసి ప్రభుత్వ సిబ్బంది నంతటిని కాంగ్రెసు ప్రచారానికి వినియోగించిందన్నారు. స్వతంత్రపార్టీపై చేసిన దుష్ప్రచారాన్ని ప్రస్తావించి, ఆంధ్రరాష్ట్రాన్ని రాజాజీ వ్యతిరేకించాడనీ, పొట్టిశ్రీరాములు మరణానికి రాజాజీ కారకుడని ప్రచారం చేశారనీ, దానికి ఎన్నికల సమస్యకూ సంబంధం యేమిటని ప్రశ్నించారు. అసలు సమస్యలను మభ్యపరచి కాంగ్రెసు యేవేవో అద్భుత కల్పనలతో ప్రచారం సాగి చిందన్నారు.

వ్యక్తిగత పెట్టుబడిదారీ విధానం కన్నా ప్రభుత్వ పెట్టుబడిదారీ విధానము ప్రమాదకరమన్నారు. సోషలిజమ్ పేరుతో స్టేట్ క్యాపిటలిజమ్ పెరిగిపోతున్నదన్నారు. దేశములో లంచగొండితనం, అవినీతి జాతీయం చేయబడినాయి కాని మరో ప్రయోజనము ఏదీ సిద్ధించలేదన్నారు.

ఎన్నికల్లో ప్రజాస్వామ్యంమొదటి దెబ్బ తినిపోయిందన్నారు. నిజంగా ఎన్నికలలో ప్రజాస్వామ్యం పెంపొందాలంటే ఎన్నికలనే జాతీయంచేసి ఓటర్లకు చీట్లు యివ్వడం, ఓటర్లను పోలింగ్ బూతులకు చేర్చుటం మొదలయిన వాటికి ప్రభుత్వం బాధ్యతవహించాలని అన్నారు.

సభాధ్యక్షుడు ప్రొఫెసర్ యస్.వి. అయ్యర్ ప్రసంగిస్తూ మనదేశంలో ప్రజాస్వామ్యంబాల్యావస్థలోఉన్నదనీ పాశ్చాత్యదేశాలలో మాదిరిగా యిదియింకా అభివృద్ధిచెందలేదనీ, ఇది అభివృద్ధి చెందేందుకు తోడ్పడవలసిన బాధ్యత అన్ని పార్టీలపైన ఉన్నదని అన్నారు. ప్రజాస్వామ్యం ఒక జీవిత విధానమనీ, దానిని సాధించడంఅందరి బాధ్యతఅని అన్నారు.

కార్యదర్శి శ్రీ ఎ.యల్. నరసింహారావు వందన సమర్పణతో సభ ముగిసింది.

ఫ్రాన్సులో ప్రచురిత మైన విజ్ఞాన గ్రంథాలు

జాతీయ భౌతిక విజ్ఞాన పరిశోధనాలయానికి బహూకరణ

న్యూఢిల్లీ మార్చి 25

ఫ్రాన్సులో ప్రచురింపబడిన విలువైన విజ్ఞాన గ్రంథ సముదాయాన్ని భారతదేశంలోని ఫ్రాన్సు రాయబారి శ్రీ జీన్ పాల్ గార్నర్ ఫ్రాన్సు ప్రభుత్వం తరపున నిన్న ఇక్కడ జాతీయ భౌతిక విజ్ఞాన పరిశోధనాలయానికి బహూకరించారు.

ఆపరిశోధనాలయం తరపున శాస్త్రి, పారిశ్రామిక పరిశోధనా సంస్థకైరెక్టరూ, కేంద్ర శాస్త్ర పరిశోధనల, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శియైనప్రొఫెసర్ ఎం. ఎస్. థాకర్ ఆ గ్రంథాలను స్వీకరించారు.

ఈ సందర్భంలో ప్రసంగిస్తూ,ప్రొఫెసర్ థాకర్ యీగ్రంథ బహూకరణ ఉభయదేశాల సహకార, సౌహార్ద భావాలకు చిహ్నమని వర్ణించారు.

ఫ్రెంచి ప్రభుత్వం శాస్త్ర పరిశోధనలకుపకరించే అనేక వైజ్ఞానిక పత్రికలను జాతీయ భౌతిక విజ్ఞాన పరిశోధనాలయానికి దాదాపుఎనిమిది సంవత్సరాల క్రితం బహూకరించింది.

కథారా బొగ్గు గనులలో రాతి బొగ్గు

ఉత్పత్తిలో రెట్టింపు పెరుగుదల

న్యూఢిల్లీ, మార్చి 25

జాతీయ బొగ్గు అభివృద్ధి సంస్థ బిహార్‌లోని కథారా బొగ్గు గనులలో రాతి బొగ్గు ఉత్పత్తిని సంవత్సరానికి 8 మిలియన్ టన్నులకు పెంచడానికి నిర్ణయించిందని ఇక్కడ అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. ఈ బొగ్గుగని ప్రస్తుతపు సాలుసరి ఉత్పత్తి శక్తి 5 మిలియన్ టన్నులు మాత్రమే.

ఇటీవల రష్యా సహకారంతో కథారాలో నెలకొల్పబడిన బొగ్గు శుద్ధి కేంద్రంలో అవసరాల దృష్ట్యా యీ నిర్ణయం తీసుకోవలసివచ్చింది 1965 మార్చి మాసంనాటికి యీ బొగ్గుశుద్ధి కేంద్రం యొక్క ఉత్పత్తి శక్తి మూడు మిలియన్ల టన్నులకు పెరుగగలదని అంచనా వేస్తున్నారు.

ఈ బొగ్గు శుద్ధి కేంద్రం ప్రాజెక్టు నివేదిక మొదలైన వాటిని లెనిన్‌గ్రాడ్ లోని బొగ్గు గనుల ప్లానింగ్ సంస్థ రూపొందిస్తుంది.

కథారా బొగ్గు శుద్ధి కేంద్రం దేశంలో యీరకం కేంద్రాలన్నింటికంటె పెద్దది అవుతుంది. ఈ కేంద్రానికి 15 మైళ్ళదూరంలో బాకారావద్ద స్థాపించడానికి తలపెట్టబడిన కొత్త ఉక్కు కర్మాగారంతోసహా అన్ని ఉక్కు కర్మాగారాలకు యీ కేంద్రం బొగ్గు సరఫరా చేస్తుంది.

—...

ఆడపిల్లలకు శ్రీనెహూ సలహా

న్యూఢిల్లీ, మార్చి 25

ఆడపిల్లలు సిటారుగా నడవడం నేర్చుకోవాలనీ అప్రమత్తంగాఉంటూ పటిష్ఠంగా పెరిగిదేదారు వృక్షాల్లాగా హుందాగా తయారు కావాలనీ ప్రధాని నెహూ నిన్న క్వీన్ మేరీ స్కూల్ స్వర్ణోత్సవాల్లో ప్రసంగిస్తూ సూచించారు. నిత్యజీవితంలో గొల్లున నవ్వారు. నవ్వులాగినతర్వాత శ్రీ నెహూ దేవదారుల్లాగా ఎత్తుగా పొడుగ్గా సన్నగా పెరుగుమని నా ద్దేశం కాదన్నారు.

—...

ద్వితీయ ప్రపంచ వాతావరణ దినోత్సవం

వ్యవసాయ రంగంలో వాతావరణ సూచనల ప్రాముఖ్యం

న్యూఢిల్లీ, మార్చి 25

భారతదేశంలో వ్యవసాయ వాతావరణ శాస్త్రానికి ప్రాముఖ్యంవుందని, భారతదేశ జాతీయాదాయంలో దాదాపు 50శాతం వ్యవసాయ రంగం నుంచీ, దానితో ప్రత్యక్ష సంబంధంగల పరిశ్రమల నుంచీ వస్తోందని కేంద్ర పౌరవిమానయానశాఖ ఉపమంత్రి శ్రీ అహమద్ మొహియుద్దీన్ నిన్న ఇక్కడ స్థానిక వాతావరణ పరిశీలన కేంద్రంలో ద్వితీయ ప్రపంచ వాతావరణ దినోత్సవ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

భారతదేశంలో వ్యవసాయ వాతావరణ శాస్త్రరంగంలో శీఘ్ర పురోగతి సాధించ బడిందని ఆ కార్యక్రమాలకు మరింత ప్రచారం లభించగలదని శాశాశిస్తున్నానని ఆయన అన్నారు.

భారతదేశంలో వ్యవసాయ వాతావరణ శాస్త్ర రంగంలో సాధింపబడిన ప్రగతిని డాక్టర్ ఎల్.ఎ.రామదాస్ సమీక్షించారు. ఈ సందర్భంలో ఇక్కడ ఒక ప్రదర్శనంకూడా ఏర్పాటు చేయబడింది.

భాషానిలయం: కొన్ని జ్ఞాపకాలు

శ్రీ వారణాశి వెంకటసుబ్బారావు

నేనీ సంస్థలో చేరి చాలా కాలమైనది. అవి చాలా విచిత్రపు రోజులు. స్వాతంత్ర్య సమరోత్సాహ వాతావరణం. దాస్యశృంఖల రాజ్యంలో మరింత దాస్యస్థితిలో హిందుపులున్న రాష్ట్రం. తెలుగు మాట్లాడుటయే దేశద్రోహం. పొట్టకోసం పాటుపడుటతప్ప మనసుకు శరీరానికి వేరే పనిలేదు. వుండకూడదు. కాని అన్ని విధముల సమృద్ధికి లోటులేదు. అయినా భాషాదాస్య విముక్తికొరకు చేతనగు రీతుల పాటుపడువారు లేకపోలేదు. శ్రీకృష్ణదేవరాయల ఆంధ్ర భాషానిలయం అట్టి సంస్థలో నొకటని చెప్పవచ్చు. దానిలో పనిచేయుటే ఒక విధమగు దేశసేవగా భావించబడేది.

కాని అట్టి ఐక్యసేవ చేయువారు తాము ఏ సంస్థ స్థాపించినను దానిపై వారికి శాశ్వతాధికారమున్నదని భావించేకాలం. ఇప్పటికిని అట్టివారు దేశంలో లేకపోలేదు. ఇతరులేవి చేసినా వారికి రుచింపదు. ఇప్పుడు చెప్పే తెలంగాణా-ఆంధ్ర అనే భేదభావము అప్పుడే తలఎత్తినవి. కాని అట్టివారిలో ఇరువక్షములవారు చేరియుండుటే ఆశ్చర్యవిషయం. అంతరంగిక విషయాలిట్లున్నను పైకి దేశసేవానమరం యథేచ్ఛగా సాగిపోయెడిది. ఆంధ్రభాషాభ్యుదయానికి ఈ నిలయం గట్టిపునాదియని చెప్పిన అతిశయోక్తి కానేరదు.

ఈ వ్యాసకారుడు యీ సంస్థ కార్యనిర్వాహక వర్గములో చాలా కాలం సభ్యుడుగా నుండుటయేగాక గౌరవ కార్యదర్శిగాకూడ పనిచేసే భాగ్యము సంపాదించగలిగిన కొలది సంఖ్యలో నొకడు. సంస్థ అభివృద్ధికి సాయశక్తులా పాటుపడినవాడని చెప్పిన అతిశయోక్తియుండదు సంస్థ అభివృద్ధికి మార్గములను సూచించుటకై యీతని యాజమాన్యమునకొకయువసంఘంకూడ స్థాపింపబడి కొన్ని సలహాలు సూచించబడినవి కాని అప్పటి వాతావరణంలో అరిపోర్టుగతి ఏమయిందో ఎవ్వరికీ తెలియదు

ఏది ఎట్లున్నను యీసంస్థ ఎన్ని కష్టములైన నెదుర్కొని నిరంతర భాషాసేవ చేయగలిగినదని దీనికికారణం కొందరు పెద్దల సహకారం శాశ్వతమేనని చెప్పకతప్పదు జగమెరిగిన వారిపేర్లు తెలుపుట భావ్యంకాదు గాని కీర్తిశేషులయిన శ్రీ మునగాల రాజా, రావిచెట్టు రంగారావు, కొమర్రాజు లక్ష్మణరావు, రంగధామ నాయుడు రాజాబహద్దూరు వెంకట రామరెడ్డిగారు చిరస్మరణీయులు.

ఇన్ని సంవత్సరములు గడిచినను తగినంత అభివృద్ధి కనబడకపోవుట విచారకరం ఇటీవలనే కొన్ని జలోచనలు యీ విషయమై జరుగుచుండుటఆశాకరం.పూర్వపు నానావేదికలో పేర్కొనినట్లు నిలయములో పుస్తకములెక్కువగా సేకరించుటయేగాక చదువరులకు అభిరుచి గలిగించు ప్రయత్నములెక్కువ కానరావు. ఇందుకు అనుభవజ్ఞుడగు పుస్తకాధికారి మిక్కిలి అవసరం అభిరుచినిబట్టి ఎవరెవరేయే పుస్తకముల చదువవలయునో సూచించు వ్యక్తి అవసరం. అట్టి విషయములలో అప్పుడప్పుడు నిపుణులతో గూడిన చిన్న చిన్న చర్చలు ఉపురాణశాస్త్రీయులు. చరిత్ర, సైన్సు, సంఘసేవ మొదలగు వానిలో-తరుచు జరుపుచుండుట లాభకరము. కేవలం పల్లికు ఉపన్యాసములవలన సభ్యులెక్కువ లాభముండదని నా అభిమతం. వానికన్న చిన్న చిన్న చర్చలు సింపోజియమ్సు ఎక్కువ ఫలితములనిచ్చును.

మరొక ముఖ్య విషయం. కార్యకర్తల గౌరవోద్యోగ కాల పరిమితి-సాంవత్సరిక ఎన్నికలుంచినను-వీలయినంతవరకు బాగా పనిచూపిన కార్యదర్శికి మరికొంతకాలం సేవచేయుట కవకాశమిచ్చిన బాగుండును. ఏదో వక సాకుమీద తరుచు వారిని మార్చి మరొకరిని ఎన్నుకొనుటచే తలపెట్టిన మంచి కార్యములు పూర్తిచేయుటకు అవకాశముండదు. ఈ విషయమై సభ్యులు గమనించినగాని పురోభివృద్ధి త్వరితగతిని జరుగజాలదు. ఇతరేతాదు గ్రంథాలయ ప్రతినిధులు ఉద్యమమును గూర్చి జరిపే పెద్దపెద్ద సభలకు పోయి క్రొత్తవిషయాలు సేకర

నేటి రాత్రి
అన్నపూర్ణా వారి
వెలుగు నీడలు

డా॥ నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి, రంగారావు, గిరిజ. జగ్గయ్య.
రాజేశ్వర్ - సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30.

నేటినుంచి 27, 28, 29 తేదీల వరకు
సా॥ 2-30 గం॥
ప్రత్యేక మ్యాట్నీలు
కార్తవరాయని కథ
(తెలుగు)
తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, రమణారెడ్డి,
కమల్ టాకీస్
చాదర్ ఘాట్
ఫోన్: 5888.

నేటి రాత్రి
శక్తి ఫిల్మ్స్
చైనా [illegible]
తా॥ పద్మిని కపూర్, కపిల, హెలెన్, మదన్‌పురి.
నిర్మాత, దర్శకుడు: శక్తి. సంగీతం: రవి.
ప్రభాత్ - హైదరాబాద్
అలంకార్ - సికింద్రాబాద్
3 ఆటలు: 3-30, 6-30, 9-30
—విజయ విడుదల

8 వ సంయుక్త వారము
లక్ష్మీ ప్రొడక్షన్స్ వారి:
ఖైదీ కన్నయ్య
సాగర్ - హైదరాబాద్
రోజు 3 ఆటలు: 2-45, 6-0 9-30
మనోహర్ - సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30
రాజరాజేశ్వరి- వరంగల్
—తప్పిండియా రిలీజ్

5 వ మహత్తర వారం
శ్రీ శ్రీనివాస్ వారి:
వైగర్ రాముడు
తా॥ ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, రేలంగి, రాజసులోచన, సంధ్య, గిరిజ.
జగత్ టాకీస్- హైదరాబాద్ సెలెక్ట్- బొల్లారం
ఆటలు: 6-15, 9-30.
—పూర్ణా విడుదల.

12 వ సంయుక్త వారం
జగపతి పిక్చర్స్:
ఆరాధన
కమల్ హైదరాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30 గం॥
మరియు లక్ష్మి- వరంగల్
—వాణి రిలీజ్

ఎన్నికల పత్రాల తణిఖీ

న్యూఢిల్లీ, మార్చి 25

తణిఖీ నిమిత్తం అందజేసే ఎన్నికల పత్రాలను గురించి, అలా తణిఖీ చేసేందుకూ ధృవీకృత ప్రతులను అందజేసేందుకూ నిర్దేశించిన రుసుమును గురించి ప్రజలవద్ద నుంచి దర్యాప్తులు వస్తున్నాయనీ, వాడని బాలట్ పత్రాల నీలు వేసిన బంగీలు, వాడిన బాలట్ పత్రాలూ, మార్కు చేసిన ఓటర్లజాబితా ప్రతులూ, పోస్టు ద్వారా ఓటు చేసే హక్కుగల వారి ప్రకటనలు, వారి సంతకాల ధృవీకరణ పత్రాలు మినహా తక్కిన అన్ని ఎన్నికల పత్రాలనూ దఖలు పరచి, తణిఖీ చేసేందుకు రిటర్నింగు ఆఫీసరు ఏర్పాటు చేయవలసివుందని ఎన్నికల నిర్వహణ నియమావళి (1961) లో 93వ నియమం నిర్దేశిస్తోందనీ ఎన్నికల కమీషన్ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది. ఎన్నికల ఖర్చుల పద్దుల ప్రతులను ఫాలియోకు లేదా అందులో భాగానికి ఒక రూపాయ చొప్పున రుసుము చెల్లించి పొందవచ్చుననికూడా ఆ పత్రికా ప్రకటనలో వుంది.

జిల్లా పరిషత్ హైస్కూలు వార్షికోత్సవం

అచ్చంపేట, మార్చి 25

అచ్చంపేటలోని జిల్లా పరిషత్ హైస్కూలు వార్షికోత్సవం పేరంట్సు దినోత్సవం యీనెల 16, 17 తేదీలలో జరిగాయి. పంచాయతీ సమితి ఉపాధ్యక్షులు శ్రీ యం. గోపాలరెడ్డి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ ఉత్సవాల సందర్భంలో వక్తృత్వ వ్యాసరచన వైజ్ఞానిక, క్రీడా పోటీలు నిర్వహించబడినవి. 17 వ తేదీన జరిగిన సభకు పంచాయతి సమితిఅధ్యక్షులు శ్రీ యం. దామోదరరెడ్డిఅధ్యక్షత వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీజి.సుబ్బయ్యశర్మసంస్థ వార్షికనివేదికను చదివినతర్వాత పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ గోపాలరెడ్డి బహుమతి ప్రదానం చేశారు అనంతరం పాఠశాల విద్యార్థులు "విముక్తి" అనేనాటకమును ప్రదర్శించారు

అణ్వస్త్ర పరీక్షల ధ్రువీకరణకుఒడంబడిక

కుదరకున్న ప్రయోగాలు పునః ప్రారంభించాల్సిందేనని లార్డు హాంం

జెనీవా, మార్చి 25

అణ్వస్త్ర పరీక్షల ధ్రువపరచుటకు ఒడంబడిక కుదరకున్న పశ్చిమదేశాలు తమ ప్రయోగాలను పునః ప్రారంభించాల్సిందేనని బ్రిటన్ విదేశీయాంగ కార్యదర్శి లార్డుహాంం నిన్న ఇచట నిరాయుధీకరణ సమావేశములో అన్నారు

రష్యా ప్రయోగాలన్నిటినీ అమెరికా తెలుసుకోగలిగిందని కృశ్చేవ్, జెనీవాలోని రష్యా అధికారులు అన్నందున లార్డు హాంం అభిప్రాయానికి సమాధానము లభించక పోవచ్చని పరిశీలకులు భావిస్తున్నారు

అణ్వస్త్ర పరీక్షలపై తూర్పు-పశ్చిమ దేశాలతో కూడిన సబ్‌కమిటీ వల్ల ఫలితమేమీ కలుగలేదు. బ్రిటన్, అమెరికా, రష్యాలతో కూడిన యీ కమిటీ యీ వారం రెండు పర్యాయాలు సమావేశమై మొత్తం 4 గంటలు మాత్రమే చర్చించాయి.

వచ్చే మాసం పరీక్షల పునఃప్రారంభానికి అమెరికాచేసేననిర్ణయం "దురాక్రమణ" వంటిదని రష్యా ప్రతినిధి అన్నారు. పరీక్షల నిషేధ ఒడంబడికను కుదుర్చుకొనుటకు రష్యాకు యిష్టమేలేదని అమెరికా ప్రతినిధి ఆరోపించాడు.

చిత్ర సమీక్ష:

వాసూ ఫిలింస్ "ఝూలా"

కష్ట సుఖాలు కావడి కుండలని ఒక సామెత ఉంది. దాన్ని గుర్తుకు తెస్తూ జీవితం ఎనుడు దిగుడుల కూడలి అని ఒక ఊళ్ళో ఉన్నతికి దాని వెనుక పాటుతో దిగువకు ప్రయాణం చేస్తుంటే ఉయ్యాలవంటిదనీ సూచిస్తూ చిత్రానికి నిర్మాతలు "ఝూలా" అని పేరుపెట్టారు.

ప్రేమ' విషాదం, అభిమానాలు, పాతివ్రత్యం, పిల్లల పెంపకం, రహస్యాలు విడమరచజాలని జీవితపు మలుపులు-ఇవన్నీ ఉన్న చక్కని సాంసారిక కథా చిత్రం ఝూలా. ధనంరాజ్ (ప్రాణ్) ఘరానా దొంగ, అతని పాతుగుడే నివసించే సుందర్ లాల్ (మనోహనకృష్ణ) నిజాయితీపరుడైన హెడ్ కానిస్టేబిల్. కేవలం సుందరలాల్ కష్టాలల్లోకి నెట్టేందుకై ధనంరాజ్ ఒక దొంగతనంచేసి సుందర్ లాల్ మీదికి నెట్టడంతో ఆతడు అనుకూలవతియిన భార్య లక్ష్మీని(నులోచన)ను వదిలికుమారుడు అరుణ్‌ను విడిచి జైలుకు పోవల్సి వస్తుంది. ఇకకష్టాలు ప్రారంభం. లక్ష్మిని జానానాటలూ అని ఉల్లోచిం వెళ్ళగొట్టారు. ఒక శ్రీమంతుని ఇంట ఆమె ఆశ్రయం కుదుర్చుకుంటుంది. వాళ్ళు అరుణ్‌ను తమకు దత్తత ఇమ్మంటారు, ఇస్తుంది. కాని అరుణ్ తమకన్నా ప్రేమించడంకోసం లక్ష్మి అక్కడ ఉండకూడదంటారు, వెళ్లిపోతుంది. అరుణ్ పెద్దబాడై డాక్టరవుతాడు (సునీల్ దత్). లక్ష్మికి దారిలో ధనంరాజ్ చే వెళ్ళగొట్టబడిన ధనంరాజ్ భార్య కూతురు కలుస్తారు. సామదానాటువల్ల ధనంరాజ్ భార్య గతిస్తూ కూతురు సుమతిని లక్ష్మికి పెంపుతిస్తుంది. లక్ష్మి ఒక డాక్టరువద్ద చేరి పొట్టపోషించుకుంటూ సుమతిని పెద్దదాన్ని చేసి అక్కడే నర్సుగా (వైజయంతిమాల) ఉంచుతుంది. అదే డాక్టరువద్ద శిక్షణకు అరుణ్‌కూడా వస్తాడు. ఇక ప్రేమ ప్రారంభం. పెళ్లిమాటలదాకా వచ్చేసరికి వియ్యాలవారితో మాట్లాడాలని అరుణ్ తల్లిదండ్రులు కోరారు. సరేనని లక్ష్మి వస్తుంది. లక్ష్మికి అరుణ్ తప్ప వేరే సంతానం, భర్త లేడని తెలిసినందున సుమతి ఎలా కూతురైంది అని అనుమానించి అవలా నిస్తారు, కథ సమస్య అయింది దీనిమా ధనంరాజ్ దేశ దేశాంతరాలు తిరిగి మనస్సు మార్చుకొని రోగిష్టిఅయి అరుణ్ సుమతిఉన్న దవాఖానాలో చేర్తాడు.ఒకరోజానలక్ష్మినికలిసినసుమతి తన కూతురని తెలుసుకుంటాడు. తిరగకు శ్రీమంతునితో ఇంటికి వియ్యం ఏర్పరచుకుంటాడు. అదే సమయానికి ధనంరాజ్‌ను అరెస్టు చేయడానికి ఇన్‌స్పెక్టరుగా ప్రొమోషైన (జైలు నుండి విడుదలైన పిమ్మట సుమతితో తిరుగుతున్న భార్యను అనుమానించి విరక్తి చెంది) సుందర్ లాల్ వస్తాడు. అందరూ అక్కడ కూడడంతో అరుణ్ లక్ష్మి సుందర్ లాల్ కుమారుడనీ సుమతి ధనంరాజ్ కూతురనీ స్పష్టమౌతుంది. వివాహం జరుగుతుంది ధనంరాజ్ జైలుకెళ్లుతాడు.

సుమతిగా వైజయంతిమాల చాల ఉత్తమ నటన ప్రదర్శించింది. డాక్టర్ అరుణ్‌గా సునీల్ దత్ ఫర్వాలేదనిపించాడు. లక్ష్మిగా సులోచన హావభావాలన్ని ప్రదర్శించగలిగింది. మనోహనకృష్ణ నటన అంత ఉత్కృష్టంగాలేదు. అందరిలోకీ చెప్పుకోదగ్గ నటన ప్రదర్శించినది ప్రాణ్. ప్రాణ్‌ను కేవలం విలన్‌గానే చూడడం అలవాటుపడిన సినీ ప్రేక్షకులు తద్భిన్న పాత్రలో ప్రాణ్ నటించి పాత్రకు ఉత్తమంగా పోషించడం చూడగలుగుతాడు. బౌటిడోర్ షాట్స్, వాటితో జతకలిసిన వైజయంతిమాల పాటల చిత్రీకరణ ఉత్తమ ఫొటోగ్రఫీకి నిదర్శనం. సలీల్ చౌదరి సంగీత దర్శకత్వం క్రింద ప్రజల నాలుకలపై నానే ట్యూన్స్ ఏమీ రాలేదు. మూడు గంటలసేపు కథ ఒకవిధంగా సస్పెన్స్ లేకుండా సాగానే నడిచిందనాలి. ఈ చిత్రానికి శ్రీ కె. శంకర్ దర్శకత్వం వహించారు.

అభిప్రాయ వేదిక:

'1982'

క్రమకు సద్యః ఫలితం ప్రాప్తించి వాళ్ళకున్న త్రికరణ శుద్ధిగా శ్రమించటమే మానవ ధర్మం. కృషి వల్ల ఫలితం తప్పక కలుగుతుంది. అయితే అందుకు కొంతకాలం పట్టవచ్చు. అనతికాలంలోనో, సుదూర భవిష్యత్తులోనో మనకుగాని మన సంతతికిగాని ఆ ఫలం దక్కుతుంది

మనదేశంలో ఈనాడు అహింసాత్మకంతో ప్రణాళికా కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. ఎన్నో ప్రాజక్టులను నిర్మిస్తున్నాం. పరిశ్రమలను స్థాపిస్తున్నాం. బీడు పడిపోయి వున్న భూములన్నీ పంటలతో కళకళలాడ్తాయి. దేశం సర్వ సంపదలతో వర్ధిల్లుతుంది. గ్రామీణులే భావి చరిత్రను వ్రాస్తున్నారు. మన రాజ్యాంగ చట్టమే యీనాటి ధర్మశాస్త్రం ప్రణాళికే మన కర్మశాస్త్రం. భావి సౌభాగ్యంకోసం యీనాడు మనం ప్రణాళికాబద్ధంగా కృషి సాగిస్తున్నాం మనకు కలుగబోయే ఫలితాలను గురించి బంగారు కలలు కంటున్నాం

శ్రీ వేలూరి సహజానంద వ్రాసిన "1982" అన్న నాటకంలో ఈ సత్యం ప్రస్ఫుటంగా కానవస్తుంది. ప్రణాళికా ధ్యేయాన్ని రచయిత ఎంతో సమర్థతతో నాటకంగా కూర్చారు కథ సాగిపోతుండగా ఈ ధ్యేయం సువ్యక్తమవుతూవస్తుంది. సామాన్య కుటుంబీకుడు రాఘవయ్య ఇరవై సంవత్సరాల తరువాత తానూ,తన దేశం ఎలా అభివృద్ధి చెందేదీ ఊహించుకుంటూ చక్కటి కలగంటాడు అప్పటికి ప్రాజెక్టులన్ని నిర్మాణం పూర్తి అవుతుంది. పొలాలన్నీ సస్యశ్యామలమవుతాయి. దేశమంతా ధాన్యపుకొట్టుగా మారుతుంది. కులమత వ్యత్యాసాలు రూపుమాసిపోతాయి. ప్రతి గృహమూ ఆనందమందిరంగా వర్ధిల్లుతుంది రాఘవయ్య కొడుకు కృష్ణుడు యానివర్సిటీ ప్రొఫెసరవుతాడు. అతని యిల్లు జనస్వర్గంగా మారుతుంది. జాగ్రదవస్థలోకి వచ్చిన తరువాత రాఘవయ్య తన కలను తలచుకొని ఆశ్చర్యపోతాడు కాని అందులో అసంభవమేదీ అతనికి కనుపించలేదు,

ఈ నాటకాన్ని రేడియో సప్తాహ సందర్భంగా హైదరాబాదు ఆకాశవాణి నిలయ ఆవరణలో యీ నెల పధ్నాలుగవతేదీన రంగస్థల నాటకముగా ఐ. ఎన్. టి. వారు ప్రదర్శించారు. ముఖ్యంగా రాఘవయ్యభార్య సీతాంగా నటించిన శ్రీమతి పార్వతి, తికుక బాలుడుగా వేసిన యుగంధర్ ప్రశంసనీయంగా నటించారు. ఈనాటకమే పదిహేడో తేదీన బ్రాడ్‌కాస్టు చేశారు. నాటక ప్రదర్శనలో రంగాకి రంగానికి మధ్య ఆలస్యం మరీ ఎక్కువగావుంది ఎక్కువ సేపు ప్రేక్షకులను వూరికే కూర్చోపెట్టడంవాంఛనీయంకాదు. లైటింగు విషయంలో ప్రత్యేకశ్రద్ధ చూపితే నాటకం ఇంకా బాగుండేది.

అయినప్పటికీ నాటకంలో సంభాషణలు ఉత్తమస్థాయిలో వుండడంవల్ల నాటకం చివరవరకు ప్రేక్షకులకు అసక్తికరంగానే వుంది స్త్రీలవారి పాత్రద్వారా రచయిత ఎన్నోసత్యాలను వివరించారు.

ఈనాటకాన్ని అందించిన ఆకాశవాణి కేంద్రంవారు అభినందనీయులు.

— జి. రా

'భూకైలాస్' నాటకం

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి సమక్షంలో విజయవాడ శ్రీ రాజరాజేశ్వరి నాట్యమండలి ఆధ్వర్యాన యీ నెల 24 వ తేదీ రాత్రి హైదరాబాదులోని ఎగ్జిబిషన్ థియేటర్‌లో ప్రదర్శించబడ్డ "భూకైలాసు" తెలుగునాటక ప్రదర్శనంలో ప్రముఖ సినీనటులు శ్రీ ఎస్. వి. రంగారావు శ్రీమతి సంధ్య ప్రధాన భూమికలు (రావణ మండోదరి పాత్రలు) నిర్వహించి నాటకానికి రక్తి కట్టించారు. సుప్రసిద్ధ రంగస్థల నటీనటులు శ్రీమతి రాజేశ్వరి శ్రీ పి. సూరిబాబు, దీనిలో నారద మాయాపార్వతి పాత్రలు ధరించి ప్రేక్షకుల మన్ననలందుకొన్నారు ఈ ప్రదర్శనానికి ఉపయోగించిన సెట్టింగులు ఆర్కెస్ట్రా నాటకానికి నిండుదనాన్ని యిచ్చాయి.

నాటకమధ్యలో ముఖ్య అతిథి నాట్యమండలి తరపున శ్రీ శివలెంక బసవయ్యశాస్త్రి (విజయవాడ) స్వాగతం చెప్పి నాటక నటీనటులను పరిచయం చేశారు - ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ తాను నాటకాలుచూచి చాలకాలమైందని తానీనాడు నాటకం చూడటానికి అవకాశం కల్పించిన మిత్రులను అభినందిస్తున్నామని సినీనటులుగా వున్నవారు రంగస్థల నాటకాలలో నటించుటకు పూనుకోవటమున్నందుకువారినిఅభినందిస్తున్నామనీ శ్రీ ఎస్: వి. రంగారావులాంటివారు నాటక కళకు సేవ చేయడానికై చేయతలచిన ప్రయత్నాన్ని ప్రోత్సహించవలసిన అవసరమెంతైనా వున్నదన్న అభిప్రాయానికి వ్యక్తంచేశారు శ్రీ ఎస్. వి. రంగారావు ఉపన్యసిస్తూ తాను 17 యేండ్ల క్రిందట నాటకాలలో నటించటం జరిగిందన్నారు. ఈనాడు తమిళ నటులందరికి విడివిడిగా అన్ని పంగులతో కూడిన నాటక సమాజాలు వున్నాయనీ వారు వాటిద్వారా తమిళనాడులో విరివిగా నాటకాలు ప్రదర్శించటం జరుగుతోందని తెలుగు నాడులో అలాంటి నాటక సమాజాలు లేవని ఆకొరత తీరితే బాగుంటుందన్న అభిప్రాయం చాలాకాలం క్రిందటనే తమకు కలిగిందనీఅదీయీవాడివిధంగా కార్యరూపం తాల్చిందని ఆయన వివరించారు. తాను ప్రారంభించతలచిన నాటకప్రదర్శనాల కార్యక్రమానికిది నాందిగని శ్రీ రంగారావు అన్నారు. శ్రీ పి. సూరిబాబు తమ ప్రసంగంలో శ్రీ రంగారావు ప్రభృతులు తిరిగి రంగస్థల నాటకాలలో నటించ సంసిద్ధులైందుకు ఆయనను అభినందించారు.

"పాండురంగమాహాత్మ్యం" చిత్రప్రదర్శన

ప్రజాపార్టీ నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఎం. ఎల్. ఏ సమక్షంలో అమరజీవి పొట్టిశ్రీరాములు స్మారకనిధిసంస్థ సహాయార్థం నేడు ఉదయం హైదరాబాదులోని బసంత్ థియేటర్‌లో ఎన్. ఏ. టి. వారి పాండురంగమాహాత్మ్యం తెలుగు చలన చిత్రం ప్రదర్శించబడినది. ఈ కార్యక్రమానికి ఎన్. ఏ. టి. సంస్థ అధిపతి శ్రీ ఎన్. టి. రామారావు (సినీనటులు) శ్రీ సముద్రాల రామానుజాచారి (జూనియర్ సముద్రాల) మొదలైనవారు హాజరైనారు ఇంటర్వల్ సమయంలో శ్రీ ఎన్. టి. రామారావు స్టేజిమీదికివచ్చి ప్రేక్షకులకు అభిమానులకు తమ అభినందనలను తెలియజేశారు. శ్రీ తెన్నేటి విశ్వనాథం యీ సందర్భంలో మాట్లాడుతూ శ్రీ పొట్టిశ్రీరాములు స్మారకనిధి సంస్థ సహాయార్థం తోడ్పడ్డ శ్రీ రామారావును అభినందించి యికముందుకూడ యిలాంటి ప్రజోపయోగ కార్యక్రమాలకు సహకరించాలని ఆయనను విజ్ఞప్తిచేశారు డా॥ మోటూరి సత్యనారాయణ వందన సమర్పణచేస్తూ యీప్రదర్శనంద్వారా సేకరించబడ్డ ధనాన్ని అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు స్మారకనిధి సంస్థగా నగరంలో నిర్వహించబడుతున్న ఆస్పత్రికి వినియోగించటం జరుగుతుందన్నారు.

స్థానిక వార్తలు

ఇన్ఫ్యూరెన్సు ఇన్‌స్టిట్యూట్సు సమాఖ్య (కె.సి. సెటల్వాడు మెమోరియల్) సప్తమవార్షిక మహాసభ యీ నెల 31న సాయంత్రము 4-30 గంటలకు హైదరాబాదులోని జాగ్లీహాలులో జరుగుతుంది. రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ సభను ప్రారంభిస్తారు.

ఆంధ్ర సంవర్ధనీ గ్రంథాలయ అధ్వర్యమున పూజ్య శ్రీ విద్యాప్రకాశానందగిరిస్వామిజీ(శ్రీకాళహస్తి) "కర్మయోగము" గురించి సికింద్రాబాదులోని శ్రీకన్యకా పరమేశ్వరీ దేవ్యాలయమునందు 26వ తేదీ సోమవారము సాయంత్రము గం॥ 6 30లకు ఉపన్యసింతురు.

ఆకాశవాణి హైదరాబాదు

కేంద్రం ఆంధ్రప్రదేశ్ శాసన సభా కార్యక్రమాలపై మార్చి24 శనివారం నుంచి వారం వారం సమీక్షను తెలుగులో రాత్రి 7-15 గంటలకు విజయవాడ, హైద్రాబాదు కేంద్రాల నుండి ప్రసారం చేస్తున్నది.

రష్యన్ చిత్రాల ఎగ్జిబిషన్

హైద్రాబాద్, మార్చి 25

హైద్రాబాదు ఆర్టు సొసైటీ ఆధ్వర్యాన యిక్కడ ఆజంశాహి పెవిలియన్‌లో ఏర్పాటుచేయబడ్డ శ్రీ యూరి పిమినోవ్ తీసిన చిత్రాల ఎగ్జిబిషన్‌ను నిన్న సాయంత్రం రాష్ట్ర సమాచార శాఖమంత్రి శ్రీ పి-వి- నరసింహారావు ప్రారంభోత్సవం చేశారు-

హైద్రాబాదు ఆర్టు సొసైటీ అధ్యక్షులు శ్రీ ఎల్-ఎన్- గుప్త సోవియట్ కళాకారునికి స్వాగతంచెప్పి ఆయనను సభికులకు పరిచయంచేశారు-

ఈ ప్రదర్శనంలో 70 చిత్రాలు వుంచబడ్డాయి- పైఎగ్జిబిషన్ ఈనెల 28 వరకు నిర్వహించబడుతుంది-

శ్రీ బి. ఎస్. మహదేవ్ సింగ్

హైద్రాబాదు, మార్చి 25

కేంద్ర ప్రావిడెంట్‌ఫండ్ ట్రస్టీల బోర్డు సమావేశంలో పాల్గొనడానికి అఖిలభారత హింద్ మజ్దూర్ సభఅధ్యక్షులు బి ఎస్. మహదేవ్ సింగు ఢిల్లీ వెళ్ళుతున్నారు. ఏప్రిల్ రెండవ తేదీ వరకు వీరు హైద్రాబాదుకు తిరిగి వస్తారు.

షోంబే - అదౌలా చర్చలు నిలుపుదల

లియోపాల్డ్‌విల్, మార్చి 25

కటాంగా అధ్యక్షుడు మోసే షోంబేతో సంప్రదింపులను కాంగో ప్రధాని సిరిల్ అదౌలా ప్రస్తుతము నిలిపివేశాడు షోంబే కటాంగా ప్రతినిధిగా తాను పూర్తిగా అధికారయుతంగా వ్యవహరిస్తున్నానని ప్రకటించేవరకూ అదౌలా యీ చర్చల్ని నిలిపివేశారు. ఇంతమాత్రాన సంప్రదింపులు భగ్నమైనట్లుకాదని అదౌలా తెలిపాడు.

జమైకాలో భూకంపం

కింగ్‌స్టన్ (జమైకా), మార్చి 25

జమైకాలో నిన్న మూడుసార్లు భూమి కంపించింది. భవనాలు అల్లాడిపోయాయి. నష్టాల వివరాలు తెలియరాలేదు.

లేఖిని

హరిద్వార్‌లో కుంభమేళా మహోత్సవములు

ఆర్యా!

హిమాలయప్రాంగణమందుపావన గంగా నదీతీరమునయున్న హరిద్వార్‌లో ఏప్రిల్ 18వ కుంభరాశియందు బృహస్పతి స్థానముతో, మేషరాశిలో సూర్యప్రవేశమువలన, శ్రీశ్రీశ్రీ గంగాప్రహోత్సవ మహాపుష్కరిణి (కుంభమేళా) సంభవమగుచున్నది. అందు ప్రథమస్నానం మాఘ బహుళ త్రయోదశి మహాశివరాత్రి దినమున (4-3-1962) ప్రారంభించబడినది. ద్వితీయ స్నానం ఫాల్గుణ బహుళ అమావాస్య (4-4-1962) రోజున ఆచరించబడును. తృతీయ మహాప్రాముఖ్య స్నానము శుభకృతు నామ సంవత్సర చైత్రశుద్ధనవమి (18-4-1962) రోజున ప్రారంభించబడి మహావైభవముతో లక్షలాది యాత్రికులు గంగాస్నాన మొనరింతురు. ఈ స్నానమే అత్యంత ప్రాముఖ్య పూర్ణకుంభ స్నానమని పిలువబడును.

ఈ మహా కుంభమేళా నిమిత్తము సుమారు యిరువది లక్షల ప్రజాసమూహము భారతదేశం నలుమూలలనుండి హరిద్వారం విచ్చేసి, గంగా స్నానమొనర్చుకొని పునీతులయ్యెదరు. "సాధూసందర్శనమ్ పుణ్యం" అనురీతిగా హిమాలయములలోని అనేక గుప్తప్రదేశములనుండి విచ్చేయు మహాసిద్ధపురుషులు వేలాది సాధువుంగవుల సందర్శన మహాభాగ్యముతో లక్షలాది ప్రజలు వారి వారి పాపములను నశింపజేసుకొని జన్మలు సార్థక మొనరించుకొందురు. అనేకమంది మహాంతులు, మండలేశ్వర్లు, వారి వారి పీఠములతో ఏనుగులు, ఒంటెలు, గుర్రములు యిత్యాది వాహనములతో, మంది నిబృందితోనూ అలంకరణార్థం అనేక బెండి, బంగారు ఆభరణాదులతో విచ్చేసి వారి వారి భక్తబృందములకు సందర్శన మొసంగుచూ ఆశీర్వదించెదరు.

గనుక ఆసేతుహిమాచలం మొదలు కన్యాకుమారివరకుగల యావద్భారతీయులు యీ కుంభమేళా మాహాత్మ్యము తెలుసుకొనుటకున్నూ శక్తిమంతులు, ధనవంతులుఆసమయమందు దేశం నలుమూలల నుండి అనేకమంది విచ్చేసి గంగాస్నాన మొనర్చుకొని సాధుసత్పురుషుల సందర్శనముతో వారి వారి జన్మములను సార్థకమొనరించుకొనగలందులకు అర్థించుచున్నాము.

ఇట్లు

స్వామి సచ్చిదానంద సరస్వతి

ఆంధ్రాశ్రమం

ఋషీకేశం. (హిమాలయములు)

లారీ- ఎక్స్‌ప్రెస్ ఢీ

ముగ్గురి మృతి, 5 గురికి గాయాలు

భోపాల్, మార్చి 25

ఇటుకలతో ఉన్న ఒక లారీ బిలాస్పూర్ - ఇందోర్ ఎక్స్‌ప్రెస్ తో బిలాస్‌పూర్‌కు 8 మైళ్ళ దూరానగల ఒక లెవెల్ క్రాసింగ్ వద్ద ఢీకొన్న ప్రమాదమందు ఒక స్త్రీతో సహా ముగ్గురు మరణించారు, 5 గురు గాయపడ్డారు లారీమీద కూర్చొని ప్రయాణం చేస్తున్న ఇద్దరు కార్మికులు వెంటనే చనిపోయారు, మరొకరు ఆసుపత్రిలో మృతిచెందారు. గాయపడిన డ్రయివరు పరిస్థితి ప్రమాదకరముగా ఉంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టరేటు
ప్రభుత్వ చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం
పి. డబ్ల్యు. డి. 259
సోమాజిగూడా, హైద్రాబాద్-4
17. మార్చి 1962

ప్రకటన

సూపర్‌వైజర్లకు (విద్యుచ్ఛక్తి వినియోగము) ఎలక్ట్రిషియన్లకు, వైర్‌మెన్లకు యోగ్యతా పత్రములిచ్చేందుకు పరీక్షలు 1962 జూన్ నెలలో నిర్వహించబడును.

సూపర్‌వైజర్లకు, ఎలక్ట్రిషియన్లకు పరీక్షలు అనంతపూర్, హైద్రాబాద్, కాకినాడ, విజయవాడలలో జరుపబడును. వైర్‌మెన్ పరీక్షలు అనంతపూర్, హైద్రాబాద్, కాకినాడ, విజయవాడలలో జరుగును.

పరీక్షలు ఇంగ్లీషు, తెలుగు, ఉర్దూ, హిందీ ఈ నాలుగు భాషలలో జరుగును.

ఈ కార్యాలయమునుండి దరఖాస్తు ఫారములు, ఇతర వివరములు పొందవచ్చును. 1962 మే నెల 10వ తేదీ వరకు సక్రమముగా పూర్తి చేసిన దరఖాస్తులు ఈ కార్యాలయమునందు అంగీకరింపబడును.

టెలిగ్రామ్: "ఎలింగో"
టెలిఫోన్: 82369
కె. అనంతస్వామిరావు
కార్యదర్శి, లైసెన్సింగ్ బోర్డు.

ఏన్యుయల్ స్టాక్ టేకింగ్ సందర్భమున 1962 మార్చి 29, 30, 31 తేదీలు మా స్టోర్స్ డిపార్టుమెంటు మూసియుంచబడును.

అన్ని విధములైన విడిభాగములు మరియు లాంత్రెట్టా స్కూటర్లు మరియు ఫియట్ కార్ల దిగుమతి ఆర్డరులకు ఇప్పటినుండి 28-2-1962 వరకు ప్రత్యేక తగ్గింపు యివ్వబడును.

ఇండియన్ కమర్షియల్ కంపెనీ ప్రైవేట్ లి.
ఫోన్ 78774 స్టోర్స్ అండ్ వర్క్‌షాప్ 74774 బ్రాంచి మేనేజర్ మహాత్మాగాంధీరోడ్ సికింద్రాబాద్-3
(Saba)

స్థాపితం 1920
రెడ్డి అండ్ కో. రిజిస్టర్డ్
గోపాలపురం. తూ॥గో॥జిల్లా.
కుష్ఠు బొల్లి మేహపొడ
వగైరా చర్మ, సుఖ, స్త్రీల కుసుమ వ్యాధులకు గ్యారంటీ చికిత్స
ఆయుర్వేద ఔషధములు లభించును.
REDDY & CO. (REGD) GOPALAPURAM E.G. DT (AP)
కేటలాగు సలహా ఉచితము.
మా బ్రాంచి ఆఫీసు: 8560 కింగ్‌స్వే సికింద్రాబాద్.

సెంట్రల్ రికార్డ్ ఆఫీస్, ఆంధ్రప్రదేశ్, హైద్రాబాద్

హైద్రాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సెంట్రల్ రికార్డు ఆఫీసులో యీ దిగువ జాబితాలో నాన్ గెజిటెడ్ పదవులకై దరఖాస్తులు కోరబడుతున్నవి:

నం.	పదవిపేరు	వేతనం	ప్రాతిపదిక వేతనానికి అలవెన్సులు డి. ఎ.	సి. ఏ.	మొత్తం ప్రాతిపదిక వేతనము	కావలసిన పదవుల సంఖ్య
1.	కెమిస్టు	రు. 200-10-310-15-400	48	10	258	1
2	కేటర్స్ సూపర్వయిజర్	రు. 125-5-155-7½-200	88	10	173	1

అర్హతలు:

కెమిస్టు: కెమిస్ట్రీ ప్రధానాంశంగా ఫిజిక్స్ లేదా జూఆలజీ లేదా బాటనీలు సబ్సిడరీలుగా బి. ఎస్సి పరీక్ష ప్రథమ శ్రేణిలో లేదా సెకండ్ క్లాసులో ఉత్తీర్ణులై ఉండాలి.

కేటర్స్ సూపర్వయిజర్లు: (1) కనీస సాధారణ విద్యార్హత. (2) పర్షియన్ లేదా ఉర్దూ లేదా మరాఠీ లేదా తెలుగు భాషల్లో కొంత ప్రవేశం ఉండాలి. (3) కనీసం రెండేళ్ళయినా ప్రభుత్వ లేదా పబ్లిక్ వ్యవస్థలోనైనా మెండర్‌గాగాని లైండర్‌గాగాని పనిచేసి ఉండాలి.

28-2-1962 నాటికి అభ్యర్థులకు 40 సంవత్సరాలు నిండి ఉండరాదు.

ఈ పదవులు తాత్కాలికమైనవి, కాని శాశ్వతంకాగల అవకాశాలున్నాయి. సొంత ఖర్చులతో తరువాత తెలుపబడే తేదీన హైద్రాబాద్‌లోని సెంట్రల్ రికార్డు డైరెక్టర్ కార్యాలయంలో సెలక్షన్ కమిటీముందు ఇంటర్వ్యూకు అభ్యర్థులు హాజరుకావాలి.

కెమిస్టు పదవికి ఎన్నికైన అభ్యర్థి రు. 500 సెక్యూరిటీగా కట్టాలి. దరఖాస్తులు చేరడానికి ఆఖరు తేది 20-4-1962.

(సం) శ్రీమతి ఎస్. ఫాటక్
అసిస్టెంట్ డైరెక్టర్

గ్రామవార్తలు

శ్రీ అయ్యదేవర వారి మృతికి ఖమ్మం జిల్లా రచయితల సంఘ సంతాపం

(స్వ-వి)

ఖమ్మం, మార్చి 25

ఖమ్మం జిల్లా రచయితల సంఘ కార్యవర్గం యీమధ్య సంఘ కార్యాలయంలో అధ్యక్షులు శ్రీ హీరాలాల్ మోరియా అధ్యక్షతన సమావేశమై ఈ దిగువ తీర్మానాలుచేసింది:

ఇటీవల ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి, ప్రఖ్యాత జాతీయ నాయకులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు అకస్మాత్తుగా స్వర్గస్థులైనందున రచయితల సంఘం గాఢసంతాపాన్ని తెలియజేస్తూ తీర్మానించవైనది. శ్రీ కాళేశ్వరరావుగారు రాజకీయవేత్తగానే కాకుండా, భాషావేత్తగా ఆంధ్ర భాషకు అనల్పమైన సేవచేశారని కూడా తీర్మానంలో పేర్కొనబడింది.

వచ్చే మే నెలలో ఖమ్మం పట్టణములో "రచయితల సమ్మేళనము" ఒక దానిని పెద్దయెత్తున జరపడానికి కూడా నిశ్చయిస్తూ తీర్మానము గావించబడినది.

భువనగిరి పూర్వ విద్యార్థి సంఘము

భువనగిరి, మార్చి 25

భువనగిరి పురజనులయొక్క ప్రోత్సాహమువలన మరియు పూర్వ విద్యార్థులయొక్క శ్రద్ధవలన పైసంఘము భువనగిరి ఉన్నత పాఠశాల ఆవరణలో సమావేశమై నూతన కార్యవర్గము ఎన్నుకొనబడినది:

ప్రెసిడెంట్‌గ శ్రీ టి. ప్రకాశ్ రావు, జనరల్ సెక్రటరీగ శ్రీ జి. బాల్ రెడ్డి, కోశాధిపతిగ శ్రీ టి సత్యనారాయణ. మరో నలుగురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొనబడిరి.

—...

ఖమ్మం జిల్లా రెవెన్యూ ఉద్యోగుల క్రీడాపోటీలు

ఖమ్మం, మార్చి 24

ఖమ్మం జిల్లా రెవెన్యూ శాఖోద్యోగుల వార్షిక క్రీడోత్సవాలను జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీజలగంవెంగళరావు యీనెల 17వ ప్రారంభించారు. ఈ కార్యక్రమాలు 2 రోజులపాటు జరిగాయి. ఉత్సవాలు ముగింపురోజున జరిగిన సభలో కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి క్రీడాపోటీలవల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఆటల పోటీలలో గెలుపొందినవారికి కలెక్టర్ సతీమణి శ్రీమతి వి.లీలా శ్రీనివాసాచారి బహుమతులందచేశారు. శ్రీ ఇ.ఎల్. రెడ్డి వందన సమర్పణ చేశారు.

నేటి రాత్రి నేటి రాత్రి

వాసు ఫిల్మ్స్ (మద్రాసు) వారి

"ఝూల"

తా॥ * వైజయంతిమాల * సునీల్‌దత్ * ప్రాణ్

దర్శకత్వం: కె. శంకర్ సంగీతం: సలీల్ చౌదరి

అధునాతన ఫర్నిచర్ మరియు ఎక్స్‌ఎల్ ప్రొజెక్టర్స్ & ఆర్. సి. ఎ. సౌండ్ సిస్టమ్ అమర్చబడినవి.

డన్‌లప్ బిల్లోలో 1001 సీట్లు గలవు. ప్లాస్టిక్ లెంటిక్యులర్ స్క్రీన్ ఆకర్షణీయమైన అలంకరణ పూర్తిచల్లదనం నిచ్చు వాతావరణం గలది.

నారంగ్

(యిర్ కండిషన్డ్)

జూంబాగ్‌రోడ్ (పుత్లిబౌలి) హైదరాబాద్

ఫోన్: 4776

ప్రవేశధరుసుము: 0-60, 1-80, 1-80, 2-50

ప్రతిరోజు 3 ఆటలు:

12-15, 3-30, 9-30

ప్రేక్షకులకు గమనిక

విద్యుత్ సరఫరా లభించనందున సా॥ 6-30 గం॥ ఆట ప్రస్తుతం ప్రదర్శించుటలేదు. పూర్తి విద్యుత్ సౌకర్యము లభించిన తరువాత 6-30 గం॥ ఆట వుండునని తెలుపవైనది.

మరియు మోహన్-ఔరంగాబాద్

ప్రకాష్ పిక్చర్స్ రిలీజ్

టెలిగ్రాఫ్ సిబ్బంది ప్రోత్సాహక పథకం

డాక్టర్ సుబ్బరాయన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 25

టెలిగ్రాఫ్ ఆఫీసులలోని సిబ్బందికి తాము మామూలుగా సంపవలసిన టెలిగ్రాముల కంటె హెచ్చు టెలిగ్రాములను పంపడానికి వారిని ప్రోత్సహించడానికి ప్రవేశపెట్టిన పథకం సిబ్బందిలో చాలమందికి ప్రయోజనకరంగా వున్నదని కేంద్ర రవాణా, కమ్యూనికేషన్ల మంత్రి డాక్టర్ వి. సుబ్బరాయన్ నిన్న లోకసభలో శ్రీ శక్త దర్శన్. డాక్టర్ జి. ఎస్. మేల్కోటేల ప్రశ్నకు ఇచ్చిన సమాధానంలో తెలియజేశారు.

సిబ్బంది ప్రోత్సాహక పథకం 1961 మే 28నుంచి అమలులోకి వచ్చినదని, అంతకుముందు అంటే దేశంలో టెలిగ్రాఫుసర్వీసు ప్రారంభమైనప్పటినుంచీ మరొక పథకం వుండేదనీ అయితేఅది కొన్ని ఇబ్బందులుగల కొన్ని సర్క్యూట్లకు మాత్రమే వర్తించేదనీ, యీపథకం అన్ని సర్క్యూట్లకు వర్తిస్తుందనీ, డా॥ సుబ్బరాయన్ చెప్పారు. టెలిగ్రాఫిస్టులకు టెలిప్రింటరు ఆపరేటర్లకు వర్తిస్తుందనీ, మామూలుగా వాలుగు వారాలశాలంలో పనిగంటకు 32 పంపాలనీ, అంతకుమించితే ఒక్కొక్కదానికి 2నయాపైసలు ఇస్తారనీకూడా ఆయనతెలిపారు.

ఇందువల్ల టెలిగ్రాములు అన్నిచోట్లకూ త్వరగావెళ్లడమేగాక సిబ్బందికి ధనదాయంకూడా వచ్చినదనీ అయితే కొందరు దానిని దుర్వినియోగపరుస్తున్నట్లు ఆరునెలల సమీక్షఫలితంగా తెలిసినదనీ, 1962మార్చి 4 నుంచీ కొన్ని మార్పులుచేశారనీ, వచ్చేకొలది వారాలలో టెలిగ్రాములు ఆలస్యం కాకుండాత్వరగా వెళ్లగలవనీ కూడా ఆయన తెలియజేశారు.

...—

'నేషనల్ సేవింగ్స్' నాటకపోటీలు

శ్రీ జి. ఎస్. ఆర్. మూర్తికి ప్రథమ బహుమతి

హైదరాబాద్, మార్చి 25

నేషనల్ సేవింగ్స్ ఆంధ్రప్రదేశ్ శాఖ డైరెక్టరుచే రాష్ట్రస్థాయిలో నిర్వహించబడ్డ తెలుగు, ఉర్దూ, ఆంగ్ల నాటక పోటీలలో ఈక్రింది నాటకాలకు బహుమతులు లభించాయని ప్రకటించబడినది. ఈ నాటకాల గ్రంథకర్తలకు బహుమతులు బహుమతి కాండ్లరూపంలో రిజిష్టర్డుపోస్టుద్వారా పంపబడతాయని ప్రకటనలో తెలుపబడినది.

తెలుగు: ప్రథమ బహుమతి (రూ 100 లు) "పిల్లల కోడి" నాటకానికి లభించింది. ఈ బహుమతి నాటక రచయిత శ్రీ జి. ఎస్- ఆర్. మూర్తి (రసన సమాఖ్య కార్యదర్శి గాంధీ నగర్ విజయవాడ) కి పంపబడుతుంది. ద్వితీయ, తృతీయ బహుమతులు 'ఉన్నదంతా చీకటైతే' అన్న నాటకానికి కష్ట సుఖాలు అన్న నాటకానికి లభించాయి. వీటి రచయితలు శ్రీ రెడుకుమిల్లి శాస్త్రి రావు (1-8-95 చిక్కడపల్లి హైదరాబాదు-20). శ్రీ మొక్కపాటి నరసింహమూర్తి (నరసింహారావుపేట, ఏలూరు పః గోః జిల్లా) గార్లకుపంపబడతాయి ఇంగ్లీషు: మొదటి బహుమతి శ్రీ టి-రాజగోపాలన్ రచించిన "నేషనల్ సేవింగ్స్" అన్న నాటకానికి లభించింది. రెండవ బహుమతి అదే నాటకాన్ని రచించిన కుమారి మీరారాజ్ బి ఏ;కు లభించింది. మూడవ బహుమతి ఎవరికిలభించలేదు. ఇంగ్లీషులోపై మొదటి రెండు బహుమతుల యిద్దరు రచయితలు హైదరాబాదుకు చెందినవారే- ఉర్దూలో శ్రీ కరీంఖాన్ (బుల్దానా జిల్లా మైసూరు రాష్ట్రం) రచించిన నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ అన్న నాటకానికి ద్వితీయ బహుమతి లభించింది.

—

పాలకొలత శేర్లనుంచి లీటర్లకు మార్పు

హైదరాబాద్, మార్చి 25

పైలట్ పాలసరఫరాపథకం క్రింద పాల అమ్మకం కొనుగోళ్లను ఏప్రిల్ 1 వతేదీ నుంచి శేర్లనుంచి లీటర్లకు మార్చ నున్నట్టు హైదరాబాద్‌లోని పాల సరఫరా పథకం ప్రత్యేకాధికారి తెలుపుతున్నారు. అన్ని పాల సమీకరణ అమ్మకం కేంద్రాలకు శావలసిన అన్ని సగంలీటర్ల సీసాలు, లీటర్ స్టెయిన్‌లెస్ స్టీల్ కొలతల పాత్రల సరఫరాకు ఏర్పాట్లు చేయబడినవి.

ఈలీటరు ప్రమాణం శేరుకన్నకొంచెంఎక్కువ ఉంటుంది. పాలకొనుగోలు,అమ్మకాలకు తదనుగుణముగా ధరలను మారుస్తారు.

.....

ఆదిలాబాద్ మున్సిపాల్టీ అధ్యక్షపదవి

ఆదిలాబాద్, మార్చి 25

ఆదిలాబాద్ మున్సిపాల్టీ అధ్యక్షులుగా మసూద్ అహ్మద్ ఖుర్షీద్ ఎన్నికయినారు. కొన్నాళ్ళ క్రితం అప్పటి అధ్యక్షుడు శ్రీ రాములు పైఅవిశ్వాస తీర్మానంవల్ల ఆ పదవి ఖాళీ అయింది.

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సరఫరా విస్తరణ

హైదరాబాద్, మార్చి 25

ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్ లోని ఖానాపూర్ తాలూకాలోని ఇంకా 5 ఇతర గ్రామాలలోను 5 పారిశ్రామిక సంస్థలకు 67 వ్యవసాయ సంస్థలకు, 304 నివాస గృహాలకు, 92 వీధి దీపాలకు విద్యుచ్ఛక్తిని సరఫరాచేసే ప్రతిపాదనను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుఆమోదించి,ఇందుకై రూ. 2,94,220 లను కేటాయించింది.

మహబూబ్ నగర్ జిల్లా కల్వకుర్తి తాలూకాలోని పడ్కాల్, తల్కొండపల్లి, చుక్కాపూర్ గ్రామాలలో 7 పారిశ్రామిక సంస్థలకు, 180 వ్యవసాయ సంస్థలకు, 28 నివాస గృహాలకు, 70 వీధి దీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరాను విస్తృతంచేసేప్రతిపాదనను కూడా బోర్డుఆంగీకరించింది. అందుకై రూ. 5,16,100 లను కేటాయించింది.

మహబూబ్‌నగర్ జిల్లా మహబూబ్ నగర్ తాలూకాలోని కొడగల్, గంగాపూర్ గ్రామాలలోని 4 పారిశ్రామిక సంస్థలకు, 68 వ్యవసాయ సంస్థలకు, 204 నివాస గృహాలకు, 48 వీధి దీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరాను విస్తృతం చేయడానికి కూడా బోర్డు అంగీకరించి అందుకై రూ. 2,69,400 లను కేటాయించింది.

వరంగల్ జిల్లా వరంగల్ తాలూకాలోని వెంకటాద్రిపేట, తాటికయాల్, రాయగూడెం గ్రామాలలో 5 పారిశ్రామిక సంస్థలకు, 59 వ్యవసాయ సంస్థలకు, 12 నివాస గృహాలకు, 19 వీధిదీపాలకు కూడా విద్యుచ్ఛక్తి సరఫరాను విస్తృతం చేయడానికి బోర్డు అంగీకరించి అందుకై రూ. 2,76,440 లను కేటాయించింది.

హైద్రాబాదులోనిసోమాజిగూడాలో ఉన్న ఎర్రగుంటమంజిల్ కాలనీలో 19 నివాస గృహాల అవసరాలకు విద్యుచ్ఛక్తి సరఫరాను విస్తృంచేసే ప్రతిపాదనను విద్యుచ్ఛక్తి పథకాల చీఫ్ ఇంజనీర్ ఆమోదించి అందుకై రూ. 11,010 లను కేటాయించారు.

కరీంనగర్ తాలూకాలోని రేకుర్తి సీతారాంపూర్ గ్రామాలలో 14 వ్యవసాయావసరాలకు విద్యుచ్ఛక్తి సరఫరాలను విస్తృతంచేసే మరొకప్రతిపాదనను కూడా చీఫ్ ఇంజనీర్ ఆమోదించి దాని ఖర్చుకై రూ. 31,460 లను కేటాయించారు.

నిజామాబాద్ జిల్లా ఎల్లారెడ్డి తాలూకాలోని నాగారెడ్డిపేట గ్రామములో ఒక వ్యవసాయ సంస్థకు, ఒక పారిశ్రామిక సంస్థకు విద్యుచ్ఛక్తి సరఫరాను, విస్తృతంచేసే వేరొక ప్రతిపాదనను కూడా చీఫ్ ఇంజనీర్ ఆమోదించి దానిఖర్చుకై రూ. 8800 లను కేటాయించారు.

.....

అఫ్గాన్ గాయకబృందం భారత పర్యటన

న్యూఢిల్లీ, మార్చి 25

పదిహేను రోజులపాటు భారతదేశంలో పర్యటించే నిమిత్తం అఫ్‌గానిస్థాన్ నుంచి గాయకుల ప్రతినిధి వర్గం నిన్న న్యూఢిల్లీ చేరుకున్నది. వీరి పర్యటన కేంద్ర ప్రభుత్వ శాస్త్ర పరిశోధన సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ యొక్క సాంస్కృతిక కార్యక్రమం క్రింద ఏర్పాటుచేయబడింది. ఈ గాయక ప్రతినిధివర్గానికి కాబూల్ రేడియో అధ్యక్షులు శ్రీ అబ్దుల్ రాఫ్ బెనవా నాయకత్వం వహిస్తున్నారు.

ఈ గాయక బృందం ప్రతినిధులు హైదరాబాద్, మద్రాసు,బొంబాయి న్యూఢిల్లీనగరాలలో ఒక్కొక్కచోట రెండేసి సంగీత ప్రదర్శనలు ఇస్తారు. న్యూఢిల్లీలో వీరి సంగీత ప్రదర్శన 1962 ఏప్రిల్ 5, 6 తేదీలలో-నవూరి హౌస్-లో ఏర్పాటుచేస్తున్నారు.

వీరు ఏప్రిల్ 7 వ తేదీన ఆగ్రా దర్శించి ఆ మర్నాడు తిరిగి కాబూలుకు వెళతారు.

—...

బ్రిగేడియర్ రాజా నిర్వహించిన కృషి

సమితి ప్రధాన కార్యదర్శి ప్రశంస

లియోపాల్డు విల్లి, మార్చి 25

కాంగోలో భారత సైనిక దళం సేనానిగా కటాంగాలో ఐక్యరాజ్య సమితి సేనల నాయకుడుగా పనిచేసిన బ్రిగేడియర్ కె.ఎ.ఎస్. రాజా గురువారం నాడు ఎలిజబెత్ విల్లినుంచి బొంబాయికి బయలుదేరారు. ఎలిజబెత్ విల్లి విమానాశ్రయంవద్ద ఎలిజబెత్ విల్లిలోని సమితి ప్రతినిధి శ్రీ జోస్‌రోల్జు-బెన్నర్ సమితి ప్రధాన కార్యదర్శి తరపున ఒక ప్రశంసా పత్రాన్నిచదివి వినిపించారు.కాంగోకు ఐక్యరాజ్య సమితికి బ్రిగేడియర్ రాజా నాయకత్వం క్రిందగల సేనలు విధేయతతోనూ, శ్రద్ధాభక్తులతోనూ చేసిన సేవనుసమితిప్రధాన కార్యదర్శి ప్రశంసించారు.బ్రిగేడియర్ ఎస్.ఆర్. ఎల్. నాథ్‌హో బ్రిగేడియర్ రాజా స్థానంలో నియమించబడ్డారు.

ఐ. ఎన్. టి. యూ నూతన కార్యవర్గం

హైద్రాబాద్, మార్చి 26

ఇండియన్ నేషనల్ థియేటర్ హైద్రాబాద్ శాఖ నూతన కార్యవర్గ యెన్నికలు యీనెల 8వ తేదీన జరిగి యీదిగువవారు ఎన్నికయ్యారు:

అధ్యక్షుడు శ్రీ బి. వి. సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు శ్రీయుతులు డా॥ రంగాచారి, పి. నరసయ్య, కాంగోపాలరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ ఏ. ఆర్. కృష్ణ, సంయుక్త కార్యదర్శి శ్రీ కామేశ్వరరావు. డివిజనల్ కార్యదర్శులు శ్రీయుతులు ఎ. రాధాకృష్ణ, పి. పి. వాయుడు, ఎస్. గోపాలమూర్తి, కోశాధిపతి శ్రీ కె. బదరీవాధ్, కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు కె. రాంగోపాలరావు, టి. వి నరసింహమూర్తి, ఎం. అప్పారావు, ఎం. వి. సుందరరావు, మంత్రి శ్రీనివాసరావు, డా॥పన్నూరిరామారావు, భాస్కరభట్ల కృష్ణారావు, ఎం. వెంకట్రావు, అబ్బూరి గోపాల కృష్ణ, టి. లింగమూర్తి, శ్రీమతి తురగా జానకి రాణి మున్నగువారు.

ఐ. ఎన్. టి. కార్యనిర్వాహక ప్రముఖుడు సాంకేతిక సహాయ దర్శకుడుగా ఉంటున్న శ్రీ మదన్ మోహన్ (ఎ. ఐ. ఆర్) ట్రాన్స్‌ఫర్ సందర్భంగా ఆయన గౌరవార్థము అల్పాహార విందు జరిగింది.

శ్రీ కామేశ్వరరావు తన నివేదికలో ఐ. ఎన్. టి. గత 9 మాసాల్లో 6 ప్రదర్శనల నిచ్చిందనీ సంస్థ రిజిస్టర్ చేయబడిందనీ శాఖ తేదీవరకూ లెక్కలు సిద్ధపరచామనీ బ్యాంక్ అకౌంట్ ప్రారంభించామనీ, కేశవ మెమోరియల్ హైస్కూలులో ఒక వర్క్‌సెంటర్‌ను యేర్పాటుచేశామనీ వివరించారు. కోశాధిపతి తమ నివేదికలో గత యేడాది 8 వేల ఆదాయం ఉందనీ మొదటిసారిగా క్రెడిట్ బ్యాలెన్స్ సాధించామనీ చెప్పారు.

...—

వేములవాడలో శ్రీ త్యాగరాజోత్సవాలు

వేములవాడ, మార్చి 25

వేములవాడ శ్రీరాజేశ్వర దేవాలయం దేవస్థానం ఆధ్వర్యాన 18 వ తేదీనుండి 22 వరకు ఐదురోజులు త్యాగరాజ జయంతి మహోత్సవాలు నిర్వహించబడినవి. కొలిమాటి ఉదయం త్యాగరాజ చిత్రపటము సభావేదికపై నిలిపి సుప్రసిద్ధ విద్వాంసులు పంచరత్న కృతిసమామ్నాయము జరిపినారు. సాయంత్రం శ్రీ పి- సాంబశివశర్మ హరికథా కాలక్షేపం జరిగింది. రాత్రి సుప్రసిద్ధ సంగీత విద్వాంసులు శ్రీ అంకయ్య గాత్రకచ్చేరి జరిగింది.

మరునాడు సాయంత్రం శ్రీ చాచం కిష్టయ్య గాత్రసంగీత కార్యక్రమము జరిగింది. రాత్రికి శ్రీమతి టి-టి. సీతతమగాన కళా నైపుణ్యము ప్రదర్శించారు. 20వ తేదీన సుప్రసిద్ధ సంగీత విద్వాంసులు శ్రీ నూకల చిన సత్యనారాయణ గాత్ర సంగీత మాలపించారు.

ఆ రాత్రి శ్రీ బాబూరావుతోషి హిందూస్థానీ సంగీత కార్యక్రమము జరిగింది.

21న శ్రీ కె. రాజశర్మ ద్రౌపదీ స్వయంవరం హరికథా కాలక్షేపం చేశారు. తర్వాత శ్రీ కె ఆంజనేయ శాస్త్రి వీణవాయించారు. 22 రాత్రి శ్రీ నందుల శ్రీరామమూర్తి గాత్ర సంగీతం వినిపించారు.

ఆ రాత్రి శ్రీ రత్నాకర శాస్త్రి రాజు దుర్యోధన ఏకపాత్రాభినయం ప్రదర్శించారు.

శ్రీచవిట సాంబయ్య కృతజ్ఞతాభినందనలతో కార్యక్రమములు ముగిసినవి.

—

కలప విజ్ఞానంలో సాలుసరి పునశ్చరణ తరగతులు

34 మంది ఇంజినీర్లకు శిక్షణ

న్యూఢిల్లీ, మార్చి 25

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలోనూ, ప్రభుత్వ సహాయంపొందే సంస్థలలోనూ, ప్రయివేటు సంస్థలలోనూ పని చేసే ఇంజినీర్లకు కేంద్ర గృహ నిర్మాణ, సరఫరా మంత్రిత్వశాఖకు చెందిన జాతీయ భవన నిర్మాణ వ్యవస్థ 1959-60 నుంచి ఇంతవరకూ మూడు పునశ్చరణ తరగతులు ఏర్పాటు చేసింది.

డెహ్రాడూన్‌లోని వన విజ్ఞాన పరిశోధనా సంస్థలో ఏర్పాటు చేయబడిన యీ తరగతులలో మొత్తము 34 మంది ఇంజినీర్లు శిక్షణపొందారు. ఏడేటా వాబుగు నుంచి ఆరు వారములపాటు యీ శిక్షణ తరగతులు నిర్వహించబడుతున్నాయి.

రెండు, మూడేళ్ళ అనుభవంగల ఇంజినీర్లు యీ శిక్షణ తరగతులకు హాజరు కావచ్చును. రాష్ట్ర ప్రభుత్వాలూ లేదా ప్రైవేటు సంస్థలలో పని చేస్తూ యీ శిక్షణ తరగతులకు హాజరయ్యే ఇంజినీర్ల వద్దనుంచి కొద్ది పాటి రుసుము వసూలు చేస్తారు.

కేంద్ర హోంమంత్రికి స్వల్పగాయం

శ్రీ శాస్త్రి ప్రయాణిస్తున్న కారు ట్రక్కుతో ఢీకొనడంవల్ల

న్యూఢిల్లీ, మార్చి 25

కేంద్రహోంమంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి వెళ్ళుతున్న కారు గతరాత్రి రూర్కీవద్ద ఒక ట్రక్కుతో ఢీకొనడంవల్ల శ్రీ శాస్త్రికి కుడిభుజంవద్ద దెబ్బ తగిలింది; ఇది స్వల్పమైనదే. ఈ కారులో ఆతని అల్లుడు, ఒక రక్షకభటుడు ఉండెను. రక్షకభటునికి తలకుగాయం తగిలింది. శ్రీశాస్త్రి చెవికి స్వామి రామతీర్థ స్మారక చిహ్నానికి శంకుస్థాపన చేయడానికి వెళ్ళుతుండగా ఈ ప్రమాదం జరిగింది-

లాల్‌బహదూర్ శాస్త్రి ఈ రాత్రి ఢిల్లీకి తిరిగి వచ్చారు-

ఎదురుగావస్తున్న ట్రక్కునుతప్పించుకొనడానికై శ్రీ శాస్త్రి కారును డ్రైవరు మరల్చగా ప్రక్కన నిలిచి ఉన్న ట్రక్కుతో అది గ్రుద్దుకున్నది-

ఢిల్లీకి వచ్చిన తర్వాత హోం మంత్రిని కల్నల్ ఆర్- డి- అయ్యర్ కల్నల్ ఎం- ఎస్- రావు పరిశీలించి కొన్నాళ్ళవరకు పూర్తి విశ్రాంతితీసుకొనవలసినదిగా సలహాఇచ్చారు- తగిలిన గాయం స్వల్పమైనదని వారము రోజులలోగా హోంమంత్రి కోలుకోగలరని తెలిపారు-

శ్రీ లాల్ బహద్దూర్ శాస్త్రి సంతోషంగా కాన్వించారు- భుజంలో కొద్ది బాధతప్ప మరేమీ లేదన్నారు-

ప్రధానిజవహర్ లాల్ నెహ్రూ ప్రధాని లక్ష్మీ గులాం మహ్మద్ హోం మంత్రిని పరామర్శించారు- ఇంకా ఇతర కేంద్ర మంత్రి మండలి సభ్యులు ఉన్నత అధికార్లు అనధికారులు లాల్ బహద్దూర్ శాస్త్రిని చూచారు-

.....

అల్యూమినియంతో క్రొత్త రకం ఓడలు

నౌకా రంగంలో సంచలనం

గలిగించిన పశ్చిమ జర్మనీ

టాంకరు ఓడ

హేంబర్గు, మార్చి 25

తేలిక ధాతువులతో నౌకా నిర్మాణం బాల్యదశలోనే ఉంది ఇప్పటికి అట్టి తేలికఓడలునాలుగు మాత్రమే తయారయినవి. వెండి రంగులోనున్న యీ నలుగు హేంబర్గు నౌకా వాణిజ్య సంస్థల పతాకంతో సముద్రాలమీద సూరైన్. ఎల్బ్ నదుల మీద ఎప్పుడూ ఇటూ-అటూ తిరుగుతూ ఉంటాయి.

అల్యూమినియంలో తయారైన ఓడలు చాల లాభదాయకమని పద్దెనిమిది మాసాలుపాటు వారిన ఆ ఓడయజమానులు చెప్పుచున్నారు. మొదటి లాభం: రంగుపూత పని, ప్రత్యేక సంరక్షణ ఉండవు. మోసుకపోయే సామాను ఏమీ పాడవదు. స్టీల్లింగాలు ఏమీ కలుగక ప్రేలుడు ప్రమాదాలేమీ ఉండవు. అల్యూమినియముతో తయారైన ఓడ మన్నగా ఉండుటవల్ల నడిచేటప్పుడు నిరోధం ఏమీ ఉండదు. కోరుడు కూడలేదు. ఎప్పటికప్పుడు శుభ్రంచేయడానికి వీలున్నది. బరువులు తక్కువ అయినా ఎక్కువ సామాను మోస్తాయి. మన్నిక కలిగి స్వల్ప అరుగు తరుగు ఖర్చులతో వీటిని నడుపవచ్చును ఎల్బ్ నది మీద హేంబర్గు ఉత్తర సముద్రాల మధ్య మార్టిన్-అను సామాను లాంచీని ఉపయోగిస్తారు. దీని పొడవు 95 అడుగులు, లోతు తొమ్మిది అడుగులు, భారవాహనశక్తి రెండువందల టన్నులు. దీన్ని బహుతేలిగ్గా సుమారు పదహారు నాటుల వేగముతో నడపవీలవుతుంది- పూర్తి వేగంతో నడుస్తున్న ఓడలకు చమురు (ఆయిల్)ను సరఫరాచేసే మరల వెంటనే వ్యతిరేక దిశలో వెళ్ళుతున్న ఓడలకు కూడ ఆ చమురును అందివ్వగలిగినంత వేగం వాటికి గలదు- దీని సహాయంతో ఇతర సామానులుకూడ వెంటనే అందివ్వడానికి తగు సదుపాయాలున్నాయి- ఒకేసారి త్రాగేనీరు, కందెన నూనెలు ఓడలకు అందించి వాటినుండి వ్యర్థ చమురును గ్రహించడానికి కూడా ఏర్పాట్లున్నాయి- ఉత్తర జర్మనీలో ప్రస్తుతం వీజరు నదిమీదనున్న నౌకా నిర్మాణ కేంద్రంలో ఒక చక్కని నమూనా ఓడ తయారులో నున్నది- దీన్నికూడా అల్యూమినియంతో తయారుచేస్తారు- ఇదికూడా టాంకరు ఓడ, అయితే ఇది జర్మనీ అంతర్భాగంలో ఉన్న సీటి మార్గాలలోనే నుంచరిస్తుంది. దీనిపేరు "ఎటిఆర్" దేనికదే ఒక విడిగా నున్న అనేక భాగాల కూర్పుతో ఇది తయారవుతుంది- ఓడ వెనుకభాగంలో ఓడను ముందుకు తోసియు సాధనమున్నూ, సౌఖ్యప్రదమైన గదులును ఉండును- వీటికి ఇంకా యితర భాగాలు కావలిస్తే జోడించవచ్చును- లేకపోతే తోపుడు నావలాగకూడ ఉపయోగించవచ్చును నడి సముద్రంలోనున్న విడిభాగాల్ని ఐదు నిముషాలలో వేరుచేయవచ్చును జోడింపులు పూర్తిగా స్వయం చాలకములు. ఈ సరిక్రొత్త ఓడ ఆర్థికంగా చాల లాభదాయకమని జర్మను ఇంజినీర్లు భావిస్తున్నారు. ఎక్కువ భారవాహక శక్తి కలిగి ఎక్కడపడితే అక్కడ విడిభాగాలుగా వేరు చేయడానికి వీళ్ళు ఇదివరకెన్నడూ లేదు ఇరకు నదీ లోయలలోనూ వంపులలో ఇవి చక్కగా ఉపయోగిస్తాయి. వంతెనలను దాటవలసివచ్చినప్పుడు "ఎటిఆర్" పైభాగాన్ని క్రిందికి దించడానికి ఏర్పాట్లు ఉన్నాయి. ఇరుకుగాఉండే రేవులలో సులువుగ తిరగడానికిగాను యిందు ప్రత్యేక చుక్కాని ఏర్పాటు గలదు నదీ యానానికే ఈ టాంకర్లు ప్రత్యేకంగా నిర్మింపబడినవి. అయితే "ఎటిఆర్"ను అనేక విధాలుగ ఉపయోగించవచ్చును. వినియోగదార్ల అవసరాన్నిబట్టి నేలబొగ్గు, రాసాయినికాలు, చమురు ఇత్యాదులు ఒకచోటనుండి మరొక చోటుకు శీఘ్రముగా చేరవేయవచ్చును. విడిభాగములు ఏ రేవులోపడితే ఆ రేవులో విడిచి, సామాను దింపి, మరల ఎక్కించగనే అన్ని విడిభాగములను మరల కూర్చి ప్రయాణము చేయడానికి వీళ్ళు కల్పింపబడ్డాయి. ఆరు మాసాలనుండి ఇట్టి ఓడ ఒకటి జయప్రదంగా పని చేస్తున్నది రెండవది యీ వేసవిలో పూర్తి అవుతున్నది- మోజువడి అమెరికన్ నిపుణులు యీ ఓడ నిర్మాణమును పరిశీలిస్తున్నారు. లైసెన్సు పొంది అమెరికాలోకూడ ఇట్టి ఓడలు తయారు చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. (యు. పి. ఎస్)

డక్కాలో 200 విద్యార్థుల అరెస్టు

డక్కా, మార్చి 25

డక్కా విశ్వవిద్యాలయ విద్యార్థులు నిన్న జరిపిన ప్రదర్శనల సందర్భంగా పోలీసులచే 200 మంది అరెస్టు చేయబడినారు-

విద్యార్థులు ఈమధ్య ప్రకటించబడిన పాకిస్తాన్ రాజ్యాంగానికి వ్యతిరేకంగా జరిగినవి- వీరు రాజకీయ నాయకుల కైళ్ళనుండి విడుదలచేయాలని పూర్తి ప్రజాస్వామిక ప్రభుత్వం నెలకొనాలని కోరారు. ఈ విద్యార్థులంతా సమ్మె చేశారు- విద్యార్థులపై రెండు తడవల బాష్పవాయు ప్రయోగము జరిగింది-

—...

దిబ్రూగర్‌లో మశూచి వ్యాధి

దిబ్రూగర్, మార్చి 25

దిబ్రూగర్ సబ్ డివిజన్ లో మశూచి వ్యాధివ్యాపించి ఇప్పటివరకు 94 గురినిపొట్టపెట్టుకున్నది. ఈ వ్యాధి సోకినవారు మొత్తం 142 మంది.

సాహిత్యసేవ 'ప్రమదల సొత్తు'

మ్యూనిచ్, మార్చి 25

పశ్చిమ జర్మనీలో ఏ పుస్తకము దూరాణములో అడుగు పెట్టినా అమ్మాయిలే పుస్తకాల్ని అమ్ముతూ ఉంటారు. నిజానికి అంగనలు ప్రదర్శించే సాహిత్య జ్ఞానం దిగ్భ్రమ కొలిపేదిగా ఉంటుంది. కొనడానికి వచ్చేవారి మనస్సులో ఆసక్తి పుట్టేటట్టు పుస్తకాల్ని [illegible] తెలుసుకుంటారు.

ఇటీవల పశ్చిమ జర్మనీ సాంఘిక వ్యవస్థలో గొప్ప మార్పు వచ్చింది. ఇంతకుముందు పురుషులు మాత్రం చేసే ఉద్యోగాలెన్నో నేడు స్త్రీలు నిర్వహించవలసి వచ్చింది- గత యుద్ధానంతరంనుండి ముఖ్యంగా పుస్తక వ్యాపారంలో స్త్రీలే పాల్గొనవలసి వచ్చింది- పూర్వం నలుగురిలో ఒకరు మాత్రమే స్త్రీ, అదైనా తన సరదా తీర్చుకోడానికి పుస్తక వ్యాపారంలో పాల్గొనటం తప్ప, వ్యాపారం చెయ్యాలని కాదు. నేడు జర్మను పుస్తక వ్యాపారంలో నలుగురిలో ముగ్గురు స్త్రీలే పుస్తక వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు- సాంఘిక అంతస్థుతో నిమిత్తం లేకుండా భిన్నవయస్సులుగల వందలాది మహిళలు పుస్తక వ్యాపారంలో చొరబడటానికి కారణమేమిటి? ఏమైనప్పటికి పోకుకు మాత్రం కాదు వాళ్ళు చేపట్టేది పనితలు ఒకసారి పుస్తకం వ్యాపారంలో దిగితే పంతుల్మల్లాగ అజన్మాంతం ఇహపరముల కోసం' సాహిత్య సేవచేస్తారు- దీనికి కారణం బహుశః స్త్రీల సహజమైన కోరికలను గ్రంథ విషయం తీరుస్తున్నది కాబోలు- కొనడానికివచ్చిన వారికి ఏమి కావాలో తెలుసుకోవడం, జిజ్ఞాసతో వచ్చుచుండు వారి కోరికలు నిమిషులేకుండ తెలుసుకొని సరియైన జవాబుఓపికతో చెప్పడంవంటివిస్త్రీలే తప్పపురుషులు చేయలేరు- నిజానికి జర్మనీలోస్త్రీలు పట్టపుస్తకాలు అమ్మే వాయగవేగాక పుస్తక సంస్థలకు అధిపతులై బవేరియా రాజధానిలో ఉన్నారు- మ్యూనిచ్‌నగరంలో ప్రతిమూడు సంస్థలలో ఒక సంస్థకు పైఅధికారి స్త్రీ అంటే అతిశయోక్తికాదు-

రవి సంయుక్త వారము

1962 కు రెండు ఫిల్మ్‌ఫేర్ అ